


# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 10 ఏప్రిల్ 2022 సంపుటి: 03 సంచిక: 207 పేజీలు: 4 వెల: రూ 3-00


# రాష్ట్రంలో ఎక్కడున్నా వదిలే ప్రసక్తే లేదు..

విశాఖపట్నం: మధురవాడ భూముల విషయంలో టీడీపీ నాయకులు, కొన్ని మీడియా సంస్థలు తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి మండిపడ్డారు. బాబు హయాంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న టీడీపీ నేతల నుంచి వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతున్నందునే భూ ఆక్రమణల పేరిట తనపై, వైఎస్సార్‌సీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న టీడీపీ నాయకులు బండారు సత్యన్నారాయణమూర్తి తదితరులతో పాటు, ఈనాడు, ఆంధ్ర జ్యోతి, టీవీ5, మహాన్యూస్ మీడియా సంస్థలపై చర్యలు తీసుకోవాలంటూ విశాఖ నార్త్ ఏసీపీ చుక్క శ్రీనివాసరావుకు శుక్రవారం పీఎంపాలెం పోలీసు స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు ఇచ్చారు. వారం పది రోజుల్లో వారికి నోటీసులిస్తామని, ఆ తర్వాత పరువునష్టం దావా వేస్తానని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి



మీడియాతో మాట్లాడుతూ... ఎన్‌సీసీ వ్యవహారంలో మొదటి నుంచీ ఏం జరిగిందో వివరించారు. “2005లో వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీల బిడ్డింగ్‌లో ఆరుగురు బిల్డర్లు పాల్గొన్నారు. దాన్లో ఎన్‌సీసీ సంస్థ అత్యధికంగా రూ.93.20 కోట్లుకు బిడ్ వేసింది. అదే ఏడాది డిసెంబర్లో ఎన్‌సీసీకి ఆ భూముల్ని ఖరారు చేశారు. 2007లో అభివృద్ధి రుసుం, వడ్డీతో కలిపి మొత్తం రూ.95 కోట్లు సంస్థ చెల్లించింది. మధురవాడ ఐటీ సెజ్ సమీపంలో మొత్తం 97 ఎకరాల్లో 33 ఎకరాలు నివాసిత స్థలం, 15 ఎకరాలు కొండ ప్రాంతం, 50 ఎకరాలు వ్యవసాయ భూమి. భూమి ఉపయోగాన్ని మార్చుకునేందుకు వారికి 2014 వరకు పట్టింది. అంతకు ముందు 2012లో ఈవ్యవహారంపై విజిలెన్స్ ఎంక్వైరీ జరిగింది. విచారణ తర్వాత సంస్థకు నోటీసులిచ్చి అడ్వకేట్ జనరల్ సూచనలతో 2013లో రద్దుచేశారు. కానీ డబ్బులు కట్టించుకుని రద్దు చేశారంటూ ఎన్‌సీసీ సంస్థ 2013 చివర్లో హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. కోర్టు 2014 మార్చిలో స్టేటస్‌కో ఉత్తర్వులిచ్చింది” అని విజయసాయిరెడ్డి వివరించారు. 2016లో సంస్థ ఈ భూములను ఫ్రీహోల్డ్ ల్యాండ్‌గా మార్చాలని ఎన్‌సీసీ అభ్యర్థించినట్లు విజయసాయిరెడ్డి చెప్పారు. “రెవెన్యూ పంపకంలో 3.5 శాతం భూమి నివాసిత ప్రదేశంగా, 4 శాతం భూమి వాణిజ్య పరంగా ప్రభుత్వానికి చెల్లిస్తామని, దానికి అంగీకరించకపోతే తమ సొమ్మును 12 శాతం వడ్డీతో వాపస్ చేయాలని సంస్థ కోరింది. ఆ కండిషన్‌కు నాటి సీఎం చంద్రబాబు అంగీకరించారు.

తరవాత కేబినెట్లో ఆమోదించి 2019 ఫిబ్రవరిలో ఫ్రీ హోల్డ్ ల్యాండ్‌గా మార్చాడు. అనంతరం క్యాబినెట్ రద్దయినా.. ఆపద్ధర్మ సీఎం హోదాలో ఎన్‌సీసీ అభ్యర్థన మేరకు చంద్రబాబు రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దుచేశారు. సంస్థకు అనుకూలంగా జీవో.121ని విడుదల చేశారు. దీనివల్ల ప్రభుత్వాదాయానికి భారీగా గండిపడింది. జీపీఏ చేసేందుకు అంగీకారం తెలపడంతో ప్రభుత్వానికి మరో రూ.50 కోట్ల నష్టం కలిగింది. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక జీపీఏ వల్ల ప్రభుత్వానికి నష్టం వస్తోంది కనక కుదరదని చెప్పి తప్పనిసరిగా రిజిస్ట్రే?టషన్ చేసుకోవాలని పేర్కొంది. భూమి విలువను అంచనా వేయడానికి కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సూచనల మేరకు మొత్తం రిజిస్ట్రేషన్ చార్జీలు, అభివృద్ధి చార్జీలు కలిపి రూ.187.97 కోట్లకుపైగా వసూలు చేశాం” అంటూ వివరించారు. దమ్ముంటే ఎన్‌సీసీ విషయంలో తప్పు చేయలేదని తిరుపతి వేంకటేశ్వరస్వామి వద్ద ప్రమాణం చేయాలని బాబుకు సవాల్ విసిరారు. చంద్రబాబు 2014?19 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏకంగా రూ.7లక్షల కోట్లు విదేశాలకు తరలించారంటూ... ప్రభుత్వ భూమిని కబ్జాచేస్తే తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోదని స్పష్టంచేశారు.

# సీబీఐ, ఈడీలకు మాయావతి భయపడ్డారు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇవాళ ఢిల్లీలో జరిగిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే, ముందు వ్యవస్థలను కాపాడుకోవాలన్నారు. కానీ అన్ని వ్యవస్థలు ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ చేతుల్లో ఉన్నాయని రాహుల్ విమర్శించారు. అధికారం కోసం రాజకీయ నాయకులు ఆరాట పడుతుంటారని, జీవితం అంతా శ్రమిస్తారని, కానీ అధికారం ఉన్న కుటుంబంలో తాను పుట్టానని, అందుకే తనకు ఆ ఇంట్రెస్ట్ లేదని రాహుల్ అన్నారు. కానీ దేశాన్ని అర్థం చేసుకోవాలన్న ఆసక్తి తనకు ఉన్నట్లు రాహుల్ చెప్పారు. ఇటీవల ముగిసిన యూపీ ఎన్నికల్లో మాయావతి పోటీపడలేదని, కూటమి ఏర్పాటు చేయాలని ఆమె సందేశం ఇచ్చామని, కానీ ఆమె స్పందించలేదన్నారు. యూపీలో దళితుల కోసం కాన్షీరాం తన గళాన్ని వినిపించారని, దాని వల్ల కాంగ్రెస్‌కు ప్రమాదం ఏర్పడిందన్నారు. కానీ మాయావతి ఈసారి దళితుల స్వరాన్ని వినిపించలేదని, ఎందుకంటే సీబీఐ, ఈడీ, పెగాసెస్‌లకు ఆమె భయపడిందని రాహుల్ విమర్శించారు.




# ఇమ్రాన్‌పై అవిశ్వాసం.. పాక్ అసెంబ్లీ వాయిదా

**అసెంబ్లీలో మాట్లాడిన ప్రతిపక్ష నేత షాబాజ్**

**సభ 12.30 నిమిషాలకు వాయిదా**

**సుప్రీం ఆదేశాల ప్రకారం ఇవాళ అవిశ్వాసంపై ఓటింగ్**

**అంతర్జాతీయ కుట్రపై చర్చిద్దాం: స్పీకర్**

ఇస్లామాబాద్: పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో ఇవాళ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఇవాళ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కాసేపట్లో ఓటింగ్ జరగనున్నది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత షాబాజ్ మాట్లాడుతూ.. సుప్రీం ఆదేశాల ప్రకారం ఇవాళ సభను నడపాలన్నారు. రాజ్యాంగం, చట్టానికి అనుకూలంగా వ్యవహరించాలని ఆయన స్పీకర్‌ను కోరారు. ఆత్మసాక్షిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. స్పీకర్ అసద్ ఖైసర్ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై జరిగిన అంతర్జాతీయ కుట్ర గురించి కూడా చర్చించాలని అన్నారు. ఆ సమయంలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఇవాల్టి ఎజెండాలో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నాలుగవ అంశంగా ఉంది. విపక్ష సభ్యులు పూర్తి సంఖ్యలో హాజరయ్యారు. ట్రెజరీ బెంచ్‌లు మాత్రం స్వల్ప సంఖ్యలో నిండి ఉన్నాయి. స్పీకర్ అసద్ సభను 12.30 నిమిషాల వరకు వాయిదా వేశారు.



# వైద్య ఆరోగ్య శాఖలో నూతన శకం



అమరావతి : వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల బదిలీల్లో పైరవీలు, పలుకుబడుల సంప్రదాయానికి సీఎం జగన్ సర్కార్ చెక్ పెట్టింది. అడ్డగోలు డిప్యుటేషన్‌లను రద్దు చేసింది. ఉద్యోగులు డీఎంహెచ్‌వో, ఆర్డీ, ఇతర రాష్ట్ర స్థాయి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి, అధికారులను ప్రసన్నం చేసుకోవాల్సిన దుస్థితికి తావివ్వకుండా వైద్య శాఖ చరిత్రలో తొలి సారి ఆన్‌లైన్ బదిలీలను చేపట్టింది. ఏపీ వైద్య విధాన పరిషత్ మినహా అన్ని విభాగాల్లో ఐదేళ్లు ఒకే చోట పని చేసిన ఉద్యోగుల్లో 30 శాతం మందిని ఇటీవల బదిలీ చేశారు. సీనియారిటీ, ఆరోగ్య పరిస్థితులు, స్పౌజ్ కోటా ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ పారదర్శకంగా బదిలీలు చేపట్టారు. ఉద్యోగులు ఎంపిక చేసుకున్న ప్రాంతాల్లోనే పోస్టింగ్‌లు వచ్చాయి. ఎలాంటి పైరవీలు లేకుండా రాష్ట్ర చరిత్రలో వైద్య శాఖలో తొలిసారి ఇలా బదిలీలు చేపట్టడం ఓ రికార్డు అని, చంద్రబాబు పాలనలో ఈ తరహాలో ఏనాడైనా బదిలీలు జరిగాయా అని వైద్య శాఖ వర్గాలు చర్చించుకుంటున్నాయి. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ)లో అన్ని హోదాల్లో 3,710 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో ఐదేళ్లు ఒకే చోట సర్వీస్ పూర్తి చేసుకున్న వారిలో 923 మంది, రిక్వెస్ట్ బదిలీకి దరఖాస్తు చేసుకున్న 117 మంది.. మొత్తంగా 1,040 మంది బదిలీ అయ్యారు.

వీరిలో ఇప్పటికే 1,022 మంది బదిలీ అయిన స్థానాల్లో రిపోర్ట్ చేశారు. ప్రజారోగ్య విభాగంలో 104 క్యాడర్‌లలో 4,761 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు. వీరిలో ఇప్పటికే మెజారిటీ శాతం మంది కేటాయించిన స్థానాల్లో బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి రాష్ట్ర ఆవిర్భావం నుంచి వైద్య, ఆరోగ్య శాఖ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పెనుమార్పులను సీఎం వైఎస్ జగన్ సర్కార్ తీసుకువస్తోంది. నాడు?నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రుల రూపు రేఖలు మారుస్తోంది. రూ.16 వేల కోట్లకు పైగా నిధులతో కొత్త వైద్య కళాశాలలు, ఆసుపత్రుల నిర్మాణంతో పాటు ప్రస్తుతం ఉన్న వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో మరమ్మతులు చేస్తున్నారు. భవనాలు, ఉపకరణాలు సమకూరుస్తున్నారు. వైద్యులు, సిబ్బంది పోస్టుల భర్తీ, ఉద్యోగుల బదిలీలు, వారికి ఉద్యోగోన్నతుల్లోనూ నూతన శకాన్ని ప్రారంభించారు. గతంలో వైద్య శాఖలో ఉద్యోగుల బదిలీలు, ఉద్యోగోన్నతులు ప్రహసనంలా ఉండేవి. పాలకుల అండ ఉన్న వారికి మాత్రమే అగ్రతాంబూలం దక్కేది. ఈ పరిస్థితిని సమూలంగా మార్చివేసింది.






# ప్రాజెక్టులపై ఏపీ సర్కార్‌కు దశదిశ లేదు: సోమువీర్రాజు

అమరావతి: రాష్ట్రంలో ప్రాజెక్టులపై ఏపీ సర్కార్‌కు దశదిశ లేదని... అందుకే ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పోలవరానికి రూ.55 వేల కోట్లు ఇవ్వాలని రాష్ట్రం ఎలా అడుగుతుందని ప్రశ్నించారు. ప్రాజెక్టులకు రూపాయి కూడా ఖర్చుపెట్టని జగన్ వేల కోట్లు ఎలా అడుగుతారని నిలదీశారు. వంశధార, మడ్డువలసలో నిర్వాసితులకు ఇంకా న్యాయం జరగలేదన్నారు. ఎచ్చెర్లలో 30 లక్షలు కూడా కేటాయించుకోలేకపోయారని విమర్శించారు. పోలవరం



ప్రాజెక్ట్‌ను మోదీ పూర్తి చేస్తారని ఆయన తెలిపారు. “మైనర్ ఇరిగేషన్ మంత్రి లేదు, బడ్జెట్ లేదు.. అందుకే అన్నమయ్య ప్రాజెక్ట్ దెబ్బతిన్నది” అని అన్నారు. నిస్సిగ్గుగా గంగవరం పోర్ట్‌లో 10 శాతం వాటా అదానీకి అమ్మేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో కరెంట్ కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. సోలార్ విద్యుత్‌కు సబ్సిడీ ఇచ్చినా వాడుకోలేకపోయారని సోమువీర్రాజు వ్యాఖ్యానించారు.

# ఉచిత హామీలపై పార్టీలను నియంత్రించలేం: ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ: రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలపై నిర్ణయం తీసుకునే అధికారం తమకు లేదని ఎన్నికల సంఘం తెలిపింది. సుప్రీంకోర్టులో జరిగిన ఓ పిల్ విచారణ సమయంలో ఈసీ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఉచిత హామీలపై రాజకీయ పార్టీలను నియంత్రించేందుకు చేసే ప్రయత్నం తమ అధికార పరిధిని దాటినట్లు అవుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఉచిత హామీలు ప్రకటించే పార్టీలను రద్దు చేయాలని బీజేపీ నేత అశ్వినీ ఉపాధ్యాయ వేసిన పిటిషన్‌పై ఇవాళ సుప్రీంలో విచారణ జరిగింది. రాష్ట్ర విధానాలను ఎన్నికల సంఘం నియంత్రించలేదని, గెలిచిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత చేపట్టే నిర్ణయాలను రెగ్యులేట్ చేయలేమని ఈసీ తెలిపింది. చట్టంలో ఎటువంటి అధికారాలు లేకుండానే అలాంటి చర్యల్ని చేపట్టలేమని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఉచిత హామీలు ఇవ్వడం రాజకీయ పార్టీల విధాన నిర్ణయమని ఈసీ పేర్కొన్నది.

# టాలీవుడ్‌లో విషాదం..

**సీనియర్ నటుడు బాలయ్య కన్నుమూత**

హైదరాబాద్: తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు బాలయ్య(94) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఉదయం యూసఫ్‌గూడలోని తన నివాసంలో కన్నుమూశారు. బాలయ్య పూర్తి పేరు మన్నవ బాలయ్య. 1930 ఏప్రిల్ 9న గుంటూరు జిల్లా అమరావతి సమీపంలోని వైకుంఠపురములో జన్మించారు. నటుడు, నిర్మాత, దర్శకుడు, రచయిత ఇలా తన బహుముఖ ప్రజ్ఞతో చిత్రసీమకు సేవలందించారు బాలయ్య. దాదాపు 300 పైగా చిత్రాల్లో నటించారు. ‘ఎత్తుకు పైఎత్తు’ చిత్రంతో నటుడిగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత చేసిన ‘భాగ్యదేవత, కుంకుమ రేఖ’చిత్రాలతో బాలయ్యకు మంచి గుర్తింపు వచ్చింది. .సీనియర్ ఎన్టీఆర్ తో ‘ఇరుగు –పొరుగు, బభ్రువాహన, బొబ్బిలియుద్ధం, పాండవవనవాసము, వివాహబంధం, శ్రీక్రిష్ణపాండవీయం’ వంటి చిత్రాలలో నటించారు.కృష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు చిత్రంలో అగ్గిరాజు పాత్ర పోషించి, మెప్పించాడు. ఆ తర్వాత ఆయనతో ‘ఈ నాటి బంధం ఏ నాటిదో’, ‘చుట్టాలున్నారు జాగ్రత్త’ వంటి చిత్రాలు నిర్మించారు బాలయ్య. చిరంజీవితో ‘ఊరికిచ్చిన మాట’ నిర్మించడమే కాదు, ఆ చిత్రానికి దర్శకత్వమూ వహించారు.‘వంశానికొక్కడు’లో బాలకృష్ణ తండ్రి పాత్రలో నటించారు . ఆ తర్వాత బాలయ్య ‘శ్రీరామరాజ్యం’లో వశిష్టుని పాత్రలో



కనిపించారు. గత కొంతకాలంగా వయసు సహకరించక పోవడంతో నటనకు కూడా దూరమయ్యారు. బాలయ్య కుమారుడు తులసీరామ్ కొన్ని చిత్రాల్లో కథానాయకుడిగా నటించారు. బాలయ్య మృతిపట్ల టాలీవుడ్ ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

ఆదివారం 10 ఏప్రిల్ 2022

## భారీ వడ్డీలతో శ్రీలంక, పాకిస్థాన్ కుదేలు

ప్రస్తుతం శ్రీలంక, పాకిస్థాన్‌లో కొనసాగుతున్న ఆర్థిక, రాజకీయ సంక్షోభం వెనుక చైనా 'ఒన్ బెల్ట్. ఒన్ రోడ్' విధానమే ముమ్మాటికీ కారణమనే వాదన వినిపిస్తోంది. పొరుగు దేశాలను గుప్పిట్లో పెట్టుకోడానికి డ్రాగన్ తొలుత అప్పులను ఎరగా వేసి.. తర్వాత వాటిని తనచెప్పు చేతల్లోకి తెచ్చుకుంటుంది. శ్రీలంక, పాకిస్థాన్ విషయంలోనూ ప్రస్తుతం జరిగింది కూడా అదే. శ్రీలంకలోని హంబన్‌టోట నౌకాశ్రయాన్ని చైనా ఎక్సిమ్ బ్యాంక్ నుంచి అధిక వడ్డీకి రుణాలు తీసుకుని నిర్మించారు. హిందూ మహాసముద్రంలో వ్యూహాత్మక రేవు నగరం హంబన్‌టోట.చైనా నుంచి తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించలేక శ్రీలంక హంబంటోటాను 99 సంవత్సరాల పాటు లీజుకు ఇచ్చింది. ఈ ఒప్పందం వల్ల శ్రీలంకకు భారీ నష్టమే జరిగింది. మహింద రాజపక్స కాలంలో అక్కడ ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులన్నీ డ్రాగన్‌వే. 2005–2015 మధ్య చైనా 14 బిలియన్ డాలర్ల రుణం అందించింది. ఇప్పుడు తడిపిమోపిడై దేశం దివాళా తీసే స్థితికి చేరింది. అలాగే, 2014 ఎన్నికల సమయంలోనూ మహింద రాజపక్స గెలుపు కోసం చైనా భారీగానే ఖర్చుచేసిందనే ప్రచారం జరిగిందిశ్రీలంక మొత్తం 55 బిలియన్ డాలర్లను అప్పును చైనా నుంచి పొందింది. శ్రీలంక ఇప్పటి వరకూ చేసిన అంతర్జాతీయ అప్పులలో చైనావే 12 శాతం. శ్రీలంక మాదిరిగానే పాకిస్థాన్ కూడా చైనా నుంచి భారీ ఆర్థిక సాయం పొందుతోంది. ఇప్పుడు ఆ దేశం కూడా రాజకీయ, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. చైనా రుణాలు రెండు ఆర్థిక వ్యవస్థలను సుస్థిర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి బదులు.. కరోనా మహమ్మారి కారణంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభంతో మరింత దిగజార్చాయి.ద్రవ్యోల్బణం కారణంగా శ్రీలంక ప్రస్తుతం నిరసనలతో అట్టుడుకుతుండగా.. తన పదవికి కాపాడుకోవడం కోసం ఇమ్రాన్ ఖాన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అయితే, ప్రస్తుతం లంక, పాకిస్థాన్‌లో సంక్షోభానికి తమకెటువంటి సంబంధం లేదని, ఇదంత తమపై పాశ్చాత్య దేశాలు చేస్తున్న దుష్ప్రచారమని చైనా అధికారిక మీడియా కొట్టిపారేస్తోంది.తమవి దోపిడీ ఆర్థిక విధానాలను తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, పాక్, శ్రీలంక వంటి దేశాలకు ఇచ్చిన రుణాలు వారి మొత్తం రుణ పోర్ట్‌ఫోలియోలలో ఒక చిన్న భాగం మాత్రమే అని నొక్కి చెప్పింది. ప్రభుత్వానికి రుణాలపై బహిరంగంగా అందుబాటులో ఉన్న సమాచారాన్ని మాత్రమే చైనా మీడియా ప్రకటించింది. కానీ పెట్టుబడులు, వాణిజ్య రుణాలు మొదలైన వాటిపై హామీ కారణంగా రుణాలు తీసుకునే దేశాల వాస్తవ సమాచారం మాత్రం వెల్లడించలేదు.పాకిస్థాన్ మాదిరిగానే శ్రీలంక మొత్తం విదేశీ రుణాల్లో తమవి 10 శాతమేనని, ఇది దాదాపు 51 బిలియన్ల డాలర్ల రుణంలో ఐదు బిలియన్ల అని వాదిస్తోంది. కానీ ఇందులో కరెన్సీ మార్పిడి, విదేశీ కరెన్సీ టర్మ్ ఫెసిలిటీ ఒప్పందాలు, చైనా ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలు ఇచ్చిన రుణాల వివరాలను తెలియజేయలేదు.చైనా ఎగ్జిమ్ బ్యాంక్ ఇచ్చిన ప్రాజెక్ట్ వారీ రుణాలు 4.8 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. వీటిలో కేవలం ఒక బిలియన్ డాలర్లకు మాత్రమే రెండు శాతం రాయితీ వడ్డీ, మిగతాది ఆరు శాతం భారీ వడ్డీ.గ్వాదర్ రేవుపాకిస్థాన్ విషయానికి వస్తే మౌలికసౌకర్యాల కల్పన ప్రాజెక్టు కోసం చైనా ఎగ్జిమ్ బ్యాంక్ ఇచ్చిన 11 బిలియన్ డాలర్ల (రాయితీ) రుణంపై 1.6 శాతం, చైనా పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్ (సిపెక్) కింద పవర్ ప్రాజెక్టులకు అందజేసిన 15.5 బిలియన్ డాలర్లు (వాణిజ్యం) రుణంపై 5–6 శాతం వడ్డీ వసూలు చేస్తోంది. అన్ని అప్పులు అమెరికా డాలర్లలోనే సూచిస్తారు. మారకం రేటు హెచ్చుతగ్గులను బహిర్గతం చేయకుండా రుణగ్రహీతలకు వడ్డీలను భారీగా విధిస్తోంది చైనా.పాకిస్థానీ రూపాయి ఏడాదికి సగటున 6 శాతం చొప్పున క్షీణించడం వల్ల దాయాది అప్పుల భారం స్థిరంగా పెరుగుతూ వస్తోంది. శ్రీలంకలోనూ లంక రూపాయి కొన్ని రోజుల వ్యవధిలో కుప్పకూలింది. హార్డ్ కరెన్సీ ధర అనూహ్యంగా పెరిగింది.అయితే, ఈ రెండు దేశాలలో సంక్షోభానికి పూర్తి కారణం బీజింగ్ అని చెప్పలేం. ఎందుకంటే ఎక్కువ భాగం ఈ దేశాల నాయకత్వంపై వ్యవహారశైలిపై ఆధారపడి ఉంది.ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు చైనా నుంచి రుణాలు సులభంగా లభ్యమవుతాయి. దీంతో ఆర్థిక అభివృద్ధి వేగంగా జరుగుతుందనే భావన ప్రజల్లో కల్పించడానికి, అధికారాన్ని నిలుపుకోవడానికి ముందూ వెనుకా ఆలోచించకుండా రుణాలు తీసుకున్నారు. అలాగే, రుణాల తీసుకునే ప్రభుత్వాలు అవినీతిమయమా లేదా అసమర్థమైనవా అనేది చైనాకు అనవసరం. ఈ విషయంలో బీజింగ్ తటస్థంగా ఉండటంతో రాజకీయ ప్రయోజనాలు ఆశించి తీసుకున్న రుణాలు ఈ రెండు దేశాలను వెంటాడుతున్నాయి. శ్రీలంకలోని హంబన్‌టోట్, పాకిస్థాన్‌లోని గ్వాదర్ నౌకాశ్రయాలు వ్యూహాత్మక ప్రాంతాల్లో ఉన్నా కానీ, వాణిజ్యపరంగా వీటికి ప్రాధాన్యత లేదు. ఈ రేవుల్లో రద్దీ అంతంత మాత్రంగా ఉంటుంది. ఇప్పటికే హంబన్‌టోటను చైనా అధీనంలోకి తెచ్చుకోగా.. రేపోమాపో గ్వాదర్‌ను హస్తగతం చేసుకోవడం ఖాయం. వాస్తవానికి ఈ రెండు నౌకాశ్రయాల నుంచి వచ్చే ఆదాయం లేదు. ఇక్కడ కార్యకలాపాలు ఆగిపోకుండా ట్రాఫిక్‌ను కొలంబో, కరాచీల నుంచి మళ్లిస్తున్నారు

## వి-శాఖలో అడగడుగునా నిఘా

విశాఖపట్టణం, ఏప్రిల్ 9, విశాఖలో రోజురోజుకీ పెరిగిపోతున్న నేరాల పట్ల పోలీసులు పౌరుల్ని అప్రమత్తం అవుతున్నారు. అన్నింటా పోలీసులు వుండలేరు కాబట్టి సీసీ టీవీల ద్వారా నేరగాళ్ళు ఆగడాలకు చెక్ పెట్టే పనిలో పడ్డారు. దొంగల ముఠాల పాలిట సింహ స్వప్నం?కిడ్నాపర్ల ఆగడాలకు కళ్ళెం వేసే నిఘా నేత్రాలు..ఈవ్ టీజర్ల, ఆకతాయిలా దుమ్ముదులిపే మూడో కన్ను.. ఇలా నిందితుల పాలిట యమపాశంగా మారాయి సీసీటీవీలు. గంటల వ్యవధిలోనే నేరస్థులను కటకటాల పాలుచేస్తున్నాయి. కేసుల ఛేధనలో అండగా నిలుస్తున్నాయ్. మంచి సత్ఫలితాలు ఇస్తుండడంతో మన ఇల్లు–మన భద్రత ద్వారా ప్రజలకు భరోసా నిస్తూ మరింత ఫోకస్ పెట్టింది విశాఖ జిల్లా పోలీస్ యంత్రాంగం.ఏపీ అడ్మినిస్ట్రేటివ్ కాపిటల్ గా మారుతున్న విశాఖ నగరంలో నేరాలకు పాల్పడితే పోలీసుల కళ్ల నుంచి తప్పించుకున్నా.. సీసీ కెమెరాల నుంచి ఎవరూ తప్పించుకోలేరు. విశాఖలో గత కొద్ది నెలల నుండి జరిగిన మేజర్ కేసులన్నీ ఇలా సీసీటీవీ ల ఆధారంగానే ఛేధించామని అంటున్నారు విశాఖ సీపీ మనీష్ కుమార్ సిన్హా. కేజీహెచ్ హాస్పిటల్ లో బాలింత వద్ద ఉన్న శిశువుకు ఇంజక్షన్ వేస్తామని చెప్పి ఇద్దరు మహిళలు ఎత్తుకెళ్లారు. ఆ ప్రాంతంలోను, నగరంలోను ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పోలీసులు గంటల వ్యవధిలోనే చాకచక్యంగా శ్రీకాకుళంలో పట్టుకున్నారు. సెల్లార్లో పెట్టిన రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ అపహరణకు గురైందని ఓ వ్యక్తి దువ్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అప్పటికే పలుస్టేషన్లలో బైక్లను దొంగిలించినట్లు కేసులు నమోదవ్వడంతో ప్రత్యేక క్రైం టీంతో దర్యాప్తు చేయగా, ఆపరేషన్ బుల్లెట్ ద్వారా సీసీ కెమెరాల ఆధారంగా 12 రాయల్ ఎన్ ఫీల్డ్ లు, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. అంతే కాదు గతేడాది లో ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు ఎంవీపీ కాలనీలో 11 చోరీలు జరిగాయి. ఇన్ని దొంగతనాలు చేసిన ఆ రాజరాజ చోర మాత్రం దొరక్కుండా తిరిగేవాడు, చాకచక్యంగా తప్పించుకున్నాడు. కానీ చివరికి డిసెంబర్ 28న శివాజీపా లెంలో చోరీ చేస్తుండగా సీసీ కెమెరాలకు చిక్కాడు. వాటి ఆధారంగా దొంగను పోలీసులు పట్టుకున్నారు. ఇలా ఇంకా ఎన్నో మేజర్ కేసులను పోలీసులు సీసీటీవీ ఆధారంగా ఛేధించిన సంఘటనలు ఉన్నాయి.నేర నియంత్రణే లక్ష్యంగా టెక్నాలజీని అంది పుచ్చుకుంటూ పోలీసులు ముందుకెళ్తున్నారు. ప్రధానంగా నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించడం, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడం, ఈవ్ టీజర్స్ ఆటకట్టించడం, దొంగతనాలు నివారించడం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను తెలుసుకోవడం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటికి సంబంధించి కమాండ్ కంట్రోల్ రూమ్ లను ఆయా పోలీ స్టేషన్ల పరిధిలో బిగించారు. గతేడాది మీ ఇల్లు– మీ భద్రత పేరుతో పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, ముందస్తు జాగ్రత్తలే ఇప్పుడు సత్ఫలితాలినిస్తున్నాయి.పోలీస్ శాఖ, జీవీఎంసీ సంయుక్తంగా నగరంలో 2,250 కి పైగా సీసీ కెమెరాలను ఏర్పాటుచేశాయి. స్టీల్ ప్లాంట్ రూ.84 లక్షలు, విశాఖ పోర్టు రూ.96 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహాయం అందించాయి. వాటితో పాటు ప్రైవేట్ సీసీ కెమెరాలు సుమారుగా 21,000 వరకు ఉన్నాయి. సిటీ పరిధిలో ప్రధానంగా 1,217 అపార్ట్ మెంట్ లకు గానూ 687 సీసీ కెమెరాలు,

824 రెస్టారెంట్ లకు గానూ 623 సీసీ కెమెరాలు, 402 లాడ్జిలుండగా 402 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాయి. వాటితో పాటు విద్యాసంస్థలు, దుకాణాలు, షాపింగ్ మాల్స్, థియేటర్లు, ఇతర ప్రైవేట్ సంస్థల్లో సుమారు 17వేల వరకు సీసీ కెమెరాలు ఉన్నాయి. ఈ సీసీ కెమెరాల్లో కనీసం 15 రోజుల రికార్డింగ్ సామర్థ్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటోంది యంత్రాంగం.దేశవ్యాప్తంగా స్మార్ట్ సిటీలకు అప్పట్లో కేంద్రం రూ.200 కోట్లు విడుదల చేసింది. ఆ నిధులు వెచ్చించి 520 సీసీ కెమెరాలను జీవీఎంసీ ఏర్పాటుచేసింది. అలాగే ఏపీ క్లౌడ్ బెస్ట్ సీసీ టీవీ సర్వైలెన్స్ ప్రాజెక్ట్ కింద పోలీస్ శాఖ 1,648 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ఇందులో కొన్ని ఆటోమేటిక్ నంబర్ రికగ్నైజేషన్ సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటిని హైవే, నగర ప్రధాన కూడలిలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు వాహనాల నంబర్ ప్లేట్లను జూమ్ చేసి, స్కాన్ చేస్తాయి. కూడలికి ముందు ప్రమాదాలు గానీ, నేరాలు గానీ జరిగితే అక్కడ నుంచి ఏ ఏ. వాహనాలు వెళ్లాయో తెలుసుకోవడానికి వీటి సహాయం తీసుకుంటారు. అంతే కాకుండా పోలీసు శాఖలో టెక్నికల్ టీం వారితో సీసీ టీవీల కోర్ టీమ్ ను ఏర్పాటు చేసారు. వీటి ద్వారా నగరంలో నేరాల కట్టడికి ప్రయత్నిస్తున్నారు పోలీసులు.

## ఏపీలో పవర్ హాలిడే ప్రకంపనలు

విజయవాడ, ఏప్రిల్ 9,గురువారం అర్ధరాత్రి నుంచీ ఏపీలోని పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటించింది వైసీపీ సర్కార్. వారాంతపు సెలవులతో పాటు వారంలో మరో రోజు పవర్ హాలిడే ప్రకటించాలని జగన్ రెడ్డి సర్కార్ అర్ధరాత్రి ఆదేశాలిచ్చింది. నిరంతరాయంగా పనిచేసే పరిశ్రమలైతే.. అవి వాడుకునే విద్యుత్ లో 50 శాతం మాత్రమే వినియోగించుకోవాలనే నిబంధన పెట్టింది.ఏపీ ఖజానాలోని నిధులన్నీ విచక్షణా లేకుండా.. ఇష్టం వచ్చినట్లు వాడేసి, ఆనక అప్పుల మీద అప్పులు చేసి, అవి కూడా రాష్ట్ర ఆదాయానికి మించి చేసేసి, ఆపైన బాండ్లను అయినకాడికి కుదవపెట్టేసి, ప్రభుత్వ విభాగాల ఖాతాల్లోని డబ్బులన్నీ తీసేసి, అతి చిన్న గ్రామపంచాయతీల్లోని నిధులూ లాగేసి, సర్పంచ్ ల చేతుల్లో చిప్పలు పెట్టి అడుక్కునేలా చేసిన వైసీపీ సర్కార్ గొప్పల చిట్టా గురించి చెప్పుకునేందుకు ఇంతకన్నా సంగతులేమి ఉంటాయి? అని ఏపీ ప్రజలు ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇవన్నీ చాలవన్నట్లు.. ఇప్పుడు తాజాగా పరిశ్రమలపైనా వైసీపీ సర్కార్ క్షుద్ర దృష్టి పడింది. ఇప్పటికే విద్యుత్ కోతల కారణంగా ఉత్పత్తి తగ్గిపోయి విలవిల్లాడుతున్న పరిశ్రమలపై పవర్ హాలిడే బండను కూడా జగన్ సర్కార్ వేయడంపై సర్వత్రా ఆందోళన, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. అసలే ఉత్తత్తులు తగ్గిపోయి, ఆర్థికంగా నష్టపోయి, కార్మికులు, సిబ్బందికి నెలవారీ జీతాలు ఇచ్చే దారి కనిపించక యజమానులు అల్లాడిపోతున్నారు. తాము నెలంతా కష్టపడి చేసిన పనికి సమయానికి జీతాలు రాక ఇక్కట్లు పడుతున్న కార్మికులు, సిబ్బంది నకనకలాడిపోతున్నారు. ఇప్పటికే అటు పరిశ్రమలు, ఇటు కార్మికులు, సిబ్బంది ఆర్థికంగా కష్టాలు ఎదుర్కొంటుంటే.. మూలిగే నక్క మీద తాటిపండు పడిన చందంగా ఇప్పుడే పవర్ హాలిడే అమలు చేయాలంటూ జగన్ రెడ్డి సర్కార్ పిడుగు లాంటి ఆదేశాలివ్వడమేంటనే ఆగ్రహం రాష్ట్ర వ్యాప్తంగా వెల్లడవుతోంది.వైసీపీ సర్కార్ చేసిన తాజా ఆదేశాల కారణంగా ఏపీలో పారిశ్రామిక ఉత్తపత్తిపై తీవ్రమైన దెబ్బ పడుతుందని పలువురి నుంచి ఆందోళన వ్యక్తం అవుతోంది. 2014కు ముందు అంటే ఎనిమిదేళ్ల నాటి పరిస్థితులు మళ్లీ ఏపీలో పునరావృతం అవుతున్నాయనే ఆవేదన జనంలో కలుగుతోంది. పరిశ్రమలకు పవర్ హాలిడే అంటే కార్మికుల ఉపాధి అవకాశాలను పెద్ద ఎత్తున దెబ్బతీసేందుకు వైసీపీ సర్కార్ తెగబడిందనే విమర్శలు వస్తున్నాయి. ఏపీకి అసలే పెట్టుబడులు రావడం లేదు. కొత్త పరిశ్రమల ఊసే లేదు. ఉన్న పరిశ్రమలు కూడా ప్రస్తుతం వాడుకుంటున్న విద్యుత్ లో 50 శాతం మాత్రమే వినియోగించుకోవాలని చెప్పడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఏపీ సర్కార్ నిర్ణయంతో కార్మికులు రోడ్డున పడే దుస్థితి వస్తుందనే కనీస పరిజ్ఞానం కూడా లేదా? అంటున్నారు

.కరోనా మహమ్మారి కారణంగా ఇప్పటికే రెండేళ్లు ఏపీలోని పారిశ్రామిక రంగం ఇబ్బందుల్లో కూరుకుపోయింది. కార్మికులు కూడా ఉపాధి కోల్పోయారు. ఇప్పుడిప్పుడే కొద్ది కొద్దిగా పరిస్థితులు చక్కబడుతున్నాయనుకుంటుంటే.. జగన్ సర్కార్ పవర్ హాలిడే పేరుతో పిడుగు వేయడం ఏంటనే విమర్శలు వస్తున్నాయి.ఒక పక్కన రాష్ట్ర ఖజానా ఖాళీ అయింది. మరో పక్కన విద్యుత్ సరఫరా చేసే సంస్థలకు బకాయిలు చెల్లించకుండా.. సర్కార్ వాటి చేత వాతలు పెట్టించుకుంటోంది. మరో పక్కన బహిరంగ మార్కెట్లో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తోంది. దీంతో సర్కార్ ఖజానాకు మరింత బొక్క పడుతోంది. నెత్తి మీదకు ఆర్థిక భారాన్ని మరింత పెంచుకున్న వైసీపీ సర్కార్ ఇక చేతులెత్తేసి.. పవర్ హాలిడే ప్రకటించడాన్ని అనేక మంది తూర్పారపడుతున్నారు. పవర్ హాలిడే ప్రకటించిన జగన్ సర్కార్ కే సమయం చిక్కితే హాలిడే ప్రకటించాలని ఏపీ జనం నిర్ణయించుకున్నారనే అభిప్రాయాలు సర్వత్రా వస్తున్నాయి. టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పినట్లు హాలిడే సీఎం జాలీరెడ్డి మూడేళ్ల పాలన మూడు ముక్కల్లో.. క్రాప్ హాలిడే.. పవర్ హాలిడే.. జాబ్ హాలిడేలతో ఏపీలో అభివృద్ధికి శాశ్వత హాలిడే అన్న మాటలు సందర్భోచితంగా ఉన్నాయంటున్నారు.

## పైన హ్యాపీ...లోలోపల బీపీ

నెల్లూరు, ఏప్రిల్ 9, 24 మంది మంత్రులు రాజీనామాలు చేసి.. తామంతా హ్యాపీగానే చేశామని బయటకు చెబుతున్నా.. వారి మాడిపోయిన ముఖాలు చూస్తేనే తెలిసిపోతోంది వారెంత అసంతృప్తితో ఉన్నారో. మనసులో ఏ బాధ, ఏ భావం ఉన్నా, ఎవరికి వారు మరో మాట మాట్లాడకుండా.. రాజీనామా లేఖలు జగనన్నకు ఇచ్చేసి.. జేబుల్లో చేతులు పెట్టుకుని మౌనంగా అలా నడుచుకుంటూ వెళ్లి పోయారు. అంతర్గతంగా అలకలు, లుకలుకలతో తాజా మాజీలంతా జగనన్నపై రగిలిపోతున్నారని తెలుస్తోంది. మూడేళ్లుగా మంత్రిగా పదవి అనుభవిస్తే.. ఇప్పుడు సడెన్‌గా తీసేస్తే.. తమపై అసమర్థులమనే ముద్ర పడుతుందని.. ప్రజల ముందు తలెత్తుకునే పరిస్థితి ఉండదని మండిపడుతున్నారు. కొందరు సీనియర్లు అయితే నేరుగా జగన్ దగ్గరే తమ అసహనం వెల్లగక్కారని చెబుతున్నారు. కొడాలి నాని అయితే మూడు రోజుల ముందే అధినేతకు పరోక్షంగా పబ్లిక్‌గా వార్నింగ్ కూడా ఇచ్చేశారు. అందుకే, సీఎం జగన్ మళ్లీ పునరాలోచన చేస్తున్నారని.. ఓ 10 మందిని తిరిగి కేబినెట్‌లోకి తీసుకుంటారని కొత్తగా ప్రచారం జరుగుతోంది. అది మరో కొత్త సమస్యకు దారి తీస్తోంది. బొత్సా, పెద్దిరెడ్డి, సురేశ్‌లాంటి వాళ్లకు మరోసారి ఛాన్స్ ఇస్తే.. వాళ్లు బెస్ట్, తామంతా వేస్ట్ అనే మెసేజ్ ప్రజల్లోకి వెళుతుందని, తాము నియోజకవర్గంలో చులకన అవుతామని వాపోతున్నారు తాజా మాజీలు. సామాజిక సమీకరణాల కారణంగా కొందరు మంత్రులను మళ్లీ కొనసాగించక తప్పదని ముఖ్యమంత్రి భావిస్తున్నారని తెలుస్తోంది. ప్రకాశం జిల్లా నుంచి సురేశ్‌కు మళ్లీ ఛాన్స్ ఇవ్వనున్నారనే ప్రచారం అదే జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసరెడ్డికి ఆగ్రహం తెప్పించింది. సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బుజ్జగించినా ఆయన అలక వీడలేదు. ఉంటే ఇద్దరం ఉండాలి.. లేదంటే ఇద్దరినీ తొలగించాల్సిందేనని పట్టుబడుతున్నారట బాలినేని. బాలినేనిని జగన్ పిలిపించుకుని మాట్లాడారని.. సురేశ్ కొనసాగి తీరుతారని సీఎం సూటిగా చెప్పినట్టు తెలిసింది.ఏపీ మంత్రి వర్గ కూర్పుపై సమీకరణాలు మారుతున్నాయి. సీనియర్లు అలకపాన్పు ఎక్కడం జగన్‌కు తలనొప్పిగా మారింది. అయితే ఏడాది క్రితం ప్రమాణస్వీకారం చేసిన వేణుగోపాల్ కృష్ణ, అప్పలరాజుపై స్పష్టత వచ్చింది. కొత్తగా కేబినెట్‌లోకి శ్రీకాకుళం నుంచి ధర్మాన ప్రసాదరావు, కృష్ణా జిల్లా నుంచి జోగి రమేష్, అనకాపల్లి నుంచి గుడివాడ అమర్‌నాథ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే రజనీ, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి, దెందులూరు ఎమ్మెల్యే కె.అబ్బయ్యచౌదరి (కమ్మ), కోనసీమ జిల్లాలో పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు(ఎస్సీ), ఎన్‌టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు(ఎస్సీ)లకు బెర్తు ఖాయమని అంటున్నా రు. మైనారిటీ కోటాల్లో హఫీజ్‌ఖాన్, ముస్తఫాల్లో ఒకరికి చోటు కల్పించబోతున్నారు. అలాగే రెడ్డి, కాపు సామాజిక వర్గాలకు ఒక్కో పదవి కట్ కాబోతోంది. తగ్గించిన పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు లభించే అవకాశమున్నట్లు సమాచారం.ఇక, మూడేళ్లుగా కళ్లల్లో వత్తులు వేసుకుని మంత్రి పదవి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న ఆర్కే రోజా అండ్ కో పరిస్థితి ఏమిటి? అనే చర్చ పార్టీలో జరుగుతోంది. తొలి మంత్రి వర్గంలోనే పదవి ఆశించి భంగపడిన ధర్మాన, ఆనం, తమ్మినేని, అంబటి, కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి.. ఇలా చాలామందే తాజా విస్తరణలోనూ ఆశలు పెట్టుకున్నారు. ఇలా జిల్లాల వారీగా లిస్ట్ భారీగానే ఉంది. కొత్త కేబినెట్‌లో మంత్రి పదవి వస్తే ఓకే, లేదంటే..? ఆశావహులంతా అసంతృప్తితో, అసహనంతో, ఆగ్రహంతో రగిలిపోవడం ఖాయం. అది పార్టీలో సంక్షోభానికీ దారి తీయెుచ్చు అంటున్నారు. తిరుగుబాటు ఛాన్సెస్ ఎక్కువగానే ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే...గతంలో అయితే జగన్‌కు పార్టీ కేడర్ అంతా కట్టప్పలా కట్టుబడి ఉండేది. అప్పట్లో ఆయనే సుప్రీం. ఆయన చెప్పిందే శాసనం. ఇస్తే మంత్రి.. పీకేస్తే మాజీ. వైసీపీ బిగ్ బాస్ జగన్‌రెడ్డి. ఇదంతా గతం. ఆ రోజులు పోయాయి. ఇప్పుడలా తలొగ్గే పరిస్థితి లేదు. కరెంట్ కోతలు, విద్యుత్ ఛార్జీలు, పీఆర్సీతో ఉద్యోగులు, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు.. ఇలా వివిధ వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉండటంతో.. జగనన్నను నమ్ముకొని మరోసారి గెలిచే పరిస్థితి లేదనే గ్రహింపునకు వచ్చేశారు ఎమ్మెల్యేలు. అందుకే, స్వతంత్రంగా ఉనికి చాటుకునేందుకు సిద్ధం అవుతున్నారు. జగన్ చెప్పినట్టు పడుండేందుకు చాలామంది ఇష్టపడటం లేదు.

## అడవుల్లో తీవ్రమైన కార్చిచ్చులు

శ్రీకాకుళం, ఏప్రిల్ 9,వేసవి కారణంగా దేశమంతటా అధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో అడవుల్లో తీవ్రమైన కార్చిచ్చులు సంభవించే అవకాశాలు ఉన్నాయని ఇంధనం, పర్యావరణం, నీటి వనరుల పర్యవేక్షణ మండలి విడుదల చేసిన అధ్యయనం హెచ్చరికలు జారీ చేసింది. భారతదేశంలో 30 శాతం జిల్లాల్లో తీవ్ర కార్చిచ్చులు సంభవించే అవకాశం ఉందని సర్వే వెల్లడించింది. ముఖ్యంగా ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా, ఒడిశాలోని కుందమాల్ జిల్లాలకు కార్చిచ్చుల ముప్పు ఉందని వార్నింగ్ ఇచ్చింది.వరదల నుంచి అనావృష్టికి, అనావృష్టి నుంచి వరదలకు మార్పులు సంభవించే ప్రాంతాల్లో గడిచిన రెండు శతాబ్దాల్లో 89 శాతం కార్చిచ్చులు సంభవించినట్లు సీఈఈడబ్ల్యూ నివేదిక వెల్లడించింది. మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా కార్చిచ్చులు చెలరేగడం సహజమేనని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కార్చిచ్చులను నియంత్రించడానికి ప్రభుత్వాలు అధిక నిధులు కేటాయించాలని అభిప్రాయపడింది. అన్యాక్రాంతమైన అటవీ భూముల పునరుద్ధరణ, అటవీ విస్తీర్ణం పెంచడం ద్వారా కార్చిచ్చులను అడ్డుకోవచ్చని.. అడవి బిడ్డల జీవన ఆధారాన్ని కాపాడుకోవచ్చని సీఈఈడబ్ల్యూ ప్రతినిధి అవినాష్ మహంతి సూచించారు.అటు ఇప్పటికే కార్చిచ్చుల కారణంగా అమెజాన్ రెయిన్ ఫారెస్ట్ విస్తీర్ణం క్రమంగా తగ్గిపోతోంది. మన తప్పిదాల కారణంగా అమెజాన్ అడవులు పునరుద్ధరణకు నోచుకోవడం లేదు. ఇలాగే జరిగితే అడవుల స్థాయి బాగా తగ్గిపోయి గడ్డిమైదానాలుగా మారే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. తొమ్మిది దేశాలలో దాదాపు 50 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న అమెజాన్ అడవులకు ఇప్పుడు గడ్డు రోజులు వచ్చాయి.

## గల్లా ఫ్యామిలీ దూరమేనా

తిరుపతి, ఏప్రిల్ 9, గల్లా కుటుంబం సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగుతుంది. కొన్ని దశాబ్దాల పాటు ఆ కుటుంబం ప్రయాణం కాంగ్రెస్ తోనే కొనసాగింది. కాంగ్రెస్ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన తర్వాత కూడా ఆ కుటుంబానికి గౌరవం ఏమాత్రం తగ్గలేదు. అయితే ఇప్పుడు మరోసారి ఆ కుటుంబం వచ్చే ఎన్నికల్లో పోటీకి దిగుతుందా? లేదా? అన్నది చర్చనీయాంశమైంది. తెలుగుదేశం పార్టీలోనే దీనిపై విస్తృత చర్చ జరుగుతోంది. అన్ని రకాలుగా బలంగా.... సామాజికంగా, ఆర్థికంగా గల్లా కుటుంబం బలమైనది. గల్లా కుటుంబానికి చంద్రగిరి నియోజకవర్గం పెట్టని కోట. తమ అమరరాజా ఫ్యాక్టరీ కూడా అక్కడే ఉండటం, కార్మికుల కుటుంబాల నుంచి అన్ని సామాజికవర్గాలు ఈ కుటుంబాన్ని ఆదరించడంతో వరస విజయాలతో గల్లా కుటుంబం చంద్రగిరి నుంచి గెలుస్తూ వచ్చేది. 1989 ఎన్నికల్లో గల్లా అరుణకుమారి చంద్రగిరి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి గెలిచారు. 1994లో నారా రామ్మూర్తినాయుడు చేతిలో ఓటమి పాలయ్యారు. ఇక 1999, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గల్లా అరుణకుమారి విజయం సాధించారు. హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేశారు. అయితే 2014లో రాష్ట్ర విభజన జరగడంతో ఆ కుటుంబం టీడీపీలో చేరింది. 2014 ఎన్నికల్లో చంద్రగిరి నుంచి గల్లా అరుణకుమారి టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆమె కుమారుడు గల్లా జయదేవ్ మాత్రం గుంటూరు ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లోనూ గల్లా జయదేవ్ రెండోసారి ఎంపీగా గుంటూరు నుంచి ఎన్నికయ్యారు. చంద్రగిరి లో ఇప్పటికే పులివర్తి నానిని ఇన్ ఛార్జిగా టీడీపీ అధినాయకత్వం నియమించింది. గుంటూరులోనూ గతంలో ఉన్న అనుకూల పరిస్థితులు ప్రస్తుతం లేవు. గల్లా అరుణకుమారి ఇప్పటికే తాను ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి పొలిట్ బ్యూరో నుంచి కూడా పక్కకు వచ్చేశారు. గుంటూరు ఎంపీగా ఈసారి గల్లా జయదేవ్ పోటీ చేయడం కష్టమేనంటున్నారు. చంద్రబాబు ఆ కుటుంబాన్ని కన్వెన్స్ చేసి పోటీలో కొనసాగిస్తారా? లేదా? అన్నది రానున్న కాలంలో తెలియాల్సి ఉంది.

## బుగ్గన ఒక్కరికే అవకాశమా

కర్నూలు, ఏప్రిల్ 9, గన్ కేబినెట్ లో అత్యంత కీలకమైన పదవిలో ఉన్న మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి. ఆయన కూడా మంత్రి పదవికి రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. బుగ్గన అవసరం రానున్న కాలంలో మరింత జగన్ కు ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఈ మూడేళ్లలో బుగ్గన బుగ్గన పట్టినట్లే అనుకోవాలి. ఢిల్లీలో ఎక్కిన గడప ఎక్కకుండా, దిగిన గడప దిగకుండా బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి అటు అప్పులతో పాటు ఇటు నిధులను కూడా తేవడంలో కొంత సక్సెస్ అయ్యారు. ఇటు సంక్షేమ పథకాలను క్యాలెండర్ ప్రకారం అమలు చేయాలి. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. ఇందుకు కావాల్సిన నిధులను కేంద్రంతో ఒప్పించి అప్పుల రూపంలోనైనా తెచ్చుకోవాలి. గత ఏడాదిన్నరగా బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి మకాం దాదాపు ఢిల్లీలోనేనని చెప్పాలి. ఆయన ఎక్కువ సమయం కేంద్ర మంత్రులను కలసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించి జగన్ బటన్ నొక్కడంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడగలిగారు. ఇప్పుడు బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి స్థానంలో కొత్త మంత్రి ఆర్థికశాఖ బాధ్యతలను చేపడితే మళ్లీ మొదటి కొస్తుంది. కొత్త మంత్రి నిధుల కోసం దారులు వెతుక్కోవాల్సి వస్తుంది. కొత్త మంత్రి ఆర్థిక శాఖపై పట్టు సాధించి మెలుకువలు నేర్చుకునేలోగా పుణ్యకాలం పూర్తయిపోతుంది. అందువల్ల ఆర్థిక మంత్రిగా కొత్తగా ఎవరు వచ్చినా ఆయనతో పాటు ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవు. అందునా ఎన్నికలకు ఇంకా రెండేళ్లు మాత్రమే సమయం ఉంది. రానున్న రెండేళ్లలో ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బటన్ నొక్కడంలో ఇబ్బందులు ఎదురైతే అది అసలుకే ముప్పు తెస్తుంది. అందుకే బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డిని కూడా వచ్చే కేబినెట్ లో కొనసాగిస్తారని చెబుతున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో బుగ్గనకు ఛాన్స్ దొరుకుతుందని, ఆ జిల్లాలో ఉన్న ఆశావహులకు వేరే కేబినెట్ ర్యాంకు ఉన్న పదవిని జగన్ ఇచ్చే అవకాశముందంటున్నారు. పైసలుతో ముడిపడి ఉన్న బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి పదవి మరి ఏ మేరకు పదిలంగా ఉంటుందన్నది రాబోయే మూడు రోజుల్లో తెలియనుంది.



# ఆర్ అండ్ బీ అధికారుల అత్యుత్సాహం...

కడప, ఏప్రిల్ 9, మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ సభ్యుడు వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసులో దర్యాప్తు చేస్తున్న సీబీఐకు... వైయస్ జగన్ ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. దీంతో సీబీఐ అధికారులు.. తన శాఖలోని ఉన్నతాధికారులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో వారు.. ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం. వైయస్ వివేకా హత్య కేసును సీబీఐ దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. దర్యాప్తు కూడా చేపట్టి దాదాపు రెండేళు కావోస్తోంది. అయితే ఈ హత్య కేసు దర్యాప్తు కోసం.. కడప వచ్చిన సీబీఐ అధికారులంతా.. స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఉంటున్నారు. అయితే ఈ గెస్ట్ హౌస్‌ను వెంటనే ఖాళీ చేయాలంటూ వారిని జగన్ ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 10వ తేదీ శ్రీరామనవమి. ఈ నేపథ్యంలో ఒంటిమిట్టలోని శ్రీరాముని ఆలయానికి సీఎం జగన్.. వచ్చి.. సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించనున్నారు. దీనిని కారణంగా చూపుతూ.. సీబీఐ అధికారులను వెంటనే .. సదరు గెస్ట్ హౌస్ ఖాళీ చేయాలంటూ ఆదేశాలు రావడం కడప జిల్లాలో హాట్ టాపిక్ అయింది. ఈ హత్య కేసు దర్యాప్తును మరింత ఆలస్యం చేసి.. ఈ కేసులోని దోషులను తప్పించే క్రమంలో ఈ ప్రభుత్వం ఆడుతున్న జగన్నాటకమనే ఓ టాక్ అయితే సోషల్ మీడియా సాక్షిగా తెగ వైరల్ అవుతోంది. మరోవైపు ఈ హత్య కేసు దర్యాప్తు ఏన్నాళ్లు చేస్తారంటూ.. వైయస్ వివేకా అభిమానులు సీబీఐపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. 2019, మార్చి 15న వైయస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. అయితే ఆయనది తొలుత గుండెపోటు అని ఎంపీ

### రోజుకో మలుపు తిరుగుతున్న వివేకా హత్య కేసు

విజయసాయిరెడ్డి చెప్పడమే కాదు.. నాటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్‌కు చెందిన మీడియాలో కూడా ఇదే వార్తలు.. వరుసగా కొన్ని గంటల పాటు ప్రసారమైంది. మరో వైపు.. ఈ హత్య టీడీపీ అధినేత చంద్రబాబు ప్రభుత్వం చేయించిందంటూ నాడు వైయస్ జగన్.. మీడియా సాక్షిగా ప్రకటించి.. దీనిపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని.. నాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఎన్నికలు రావడం.. ఆ ఎన్నికల్లో వైయస్ జగన్ .. పార్టీ ఘన విజయం సాధించడం.. జగన్ ముఖ్యమంత్రి కావడం అంతా చకచకా జరిగిపోయింది. అయితే జగన్ ప్రభుత్వంలో .. తన తండ్రి హత్య కేసులో దోషులు ఎవరో తెలుస్తోందని వైయస్ వివేకా భార్య సౌభాగ్యమ్మ, ఆయన కుమార్తె వైయస్ సునీత వెయ్యి కళ్లతో ఎదురు చూశారు. కానీ ఈ హత్య కేసు దర్యాప్తుపై వైయస్ జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. వైయస్ సునీత ఢిల్లీ వెళ్లి... కేంద్రంలోని పెద్దలను సైతం కలిసి.. జరిగిన విషయాన్ని వారికి వివరించడమే కాకుండా.. సౌభాగ్యమ్మ, సునీతలు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనితో వివేకా హత్య కేసును సీబీఐకు అప్పగిస్తూ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో సీబీఐ రంగంలోకి దిగి.. తనదైన శైలిలో దర్యాప్తు చేపట్టడం.. ఆ క్రమంలో వివేకా మాజీ డ్రైవర్ దస్తగిరి అప్రూవర్‌గా మారి.. వివేకా హత్య వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులతోపాటు ఈ హత్యకు సుపారీ కింద కోట్లాది రూపాయిలు చేతులు మారినట్లు అతడు సీబీఐ అధికారులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. ఆ తర్వాత ఉహించని పరిణామాలు చోటు చేసుకున్నాయి.ఈ హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులపైనే కాదు.. వివేక కుమార్తె, అల్లుడుపైన కూడా.. ఎదురు కేసులు పెట్టేందుకు కొంత మంది వ్యక్తులు రంగంలోకి దిగడం.. ఆ క్రమంలో అసలు ఈ కేసులో ఏం జరుగుతుందో.. ఎవరికీ అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీంతో సీబీఐ ఉన్నతాధికారులు.. తమ శాఖ ఉన్నతాధికారులతో.. ఈ కేసు దర్యప్తులో భాగంగా వరుసగా చోటు చేసుకోంటున్న పరిణామాలను వివరించడం.. ఆ తర్వాత వారికి ఈ కేసు విచారణలో కీలక ఆదేశాలు జారీ కావడం.. ఆ క్రమంలో మళ్లీ వారు రంగంలోకి దిగి.. తమ పని తాము చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. అందులోభాగంగా వివేకా హత్య కేసులో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి వైయస్ భాస్కరరెడ్డిలకు కూడా నోటిసులు ఇచ్చేందుకు సీబీఐ అధికారులు వెళ్లగా.. వాటిని తీసుకునేందుకు వారు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ కేసు మరికొద్ది రోజుల్లో తుది దశకు చేరుకోనుందని ఓ చర్చ అయితే తెలుగు ప్రజల్లో బలంగా ఉంది. కానీ తాజాగా సీఎం వైయస్ జగన్.. ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షాని కలిసి వచ్చి.. రావడంతోనే.. కడపలో దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఖాళీ చేయాలంటూ ఆదేశాలు ఇవ్వడం ఏమిటనే ఓ చర్చ అయితే .. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. పోలిటికల్ సర్కిల్‌లో కూడా పలు సందేహాలకు తావిస్తోంది

# సిపిఎం, సిపిఐ నిరసన

విశాఖపట్నం బిజెపి నాయకులు ఉత్తరాంధ్రలో చేపట్టిన జల యాత్ర పేరుతో మరోసారి ఉత్తరాంధ్ర ప్రజానీకానికి తీవ్ర ద్రోహం చేస్తున్నారని సిపిఐ సిపిఎం నాయకులు ఆరోపించారు. ఉత్తరాంధ్రకు బిజెపి న్యాయం చేయాలనుకుంటే మోడీ పై ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ జరగకుండా చేయాలని, పోలవరానికి నిధులు సక్రమంగా కేటాయిస్తే ఉత్తరాంధ్ర కు పుష్కలంగా నీరు వస్తుందని తెలిపారు. బిజెపి చేపట్టిన జల యాత్ర నిరసిస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం నాయకులు మాట్లాడుతూ గత420 రోజులుగా స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అఖిలపక్షం పోరాటం చేస్తున్నా ..బిజెపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని అన్నారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమం నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించ్చడానికి ఉత్తరాంధ్ర జల యజ్ఞం పేరిట బిజెపి దొంగ యాత్రలు చేస్తుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు కేటాయించకుండా నేడు జలంకోసం పోరుబాట పేరిట బిజెపి యాత్రలు చేయడం హాస్యాస్పదం అని అన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చి 8 ఏళ్ళు గడుస్తున్నా కేంద్ర విద్యా సంస్థలకు పూర్తి స్థాయి నిధులు కేటాయించకపోవడం వల్ల విద్యాలయాలు నిర్మాణం పూర్తి కాలేదని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్, ఎయిర్ ఇండియా, గంగవరం పోర్టు, ఉత్తరాంధ్ర సముద్రతీరాన్ని బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ల పరం చేసిందని అన్నారు. రాజకీయ లబ్ది కోసం మత వైషమ్యాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.

# జగన్ దబిడి దిబిడేనా...

విశాఖపట్టణం, ఏప్రిల్ 9, జగన్ తాను చెప్పినట్లుగానే చేసుకుపోతున్నాడు. మొత్తం మంత్రి వర్గం చేత రాజీనామా చేయించాడు. ప్రస్తుతం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి మినహా మరో మంత్రి లేరనే చెప్పాలి. రాజీనామాలు జగన్ కు ఇచ్చేసిన మంత్రులు తమ సొంత వాహనాల్లో బయలుదేరి వెళ్లిపోయారు. ఎలాంటి అసంతృప్తులు లేవు. ముందుగానే జగన్ మంత్రి వర్గ విస్తరణ ఉండటంతో దాదాపు అందరూ మానసికంగా సిద్దమయిపోయారు. అదే ఇప్పుడు జగన్ కు అడ్వాంటేజీ అయింది. ఎన్నడూ లేని విధంగా.... అయితే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, విభజన ఆంధ్రప్రదేశ్ లోనూ ఎన్నడూ జరగని విధంగా మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని చెబుతున్నారు. మరి రాజకీయంగా జగన్ కు ఈ నిర్ణయం ఏ మేరకు లాభిస్తుందో తెలియదు కాని, ఈ రెండు నెలలు జగన్ కు కత్తిమీద సామే. పార్టీలో ఈ రెండేళ్లలో విభేదాలు మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే అగ్రకులాల నేతలకు, ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలకు మధ్య పొసగడం లేదు. రిజర్వ్ డ్ నియోజకవర్గాల్లో ఈ పరిస్థి?తి బాగా కన్పిస్తుంది. ఇప్పుడు జగన్ మంత్రి వర్గంలో అగ్రకులాలకు ప్రాధాన్యత గతంలో కంటే తగ్గించాలని భావిస్తున్నారు. ఎన్నికల టీం కావడంతో ఎక్కువ మందిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను మంత్రివర్గంలోకి చేర్చుకోవాలన్న ఉద్దేశ్యంలో జగన్ ఉన్నారు. ఈ మేరకు కొందరికి జగన్ సంకేతాలు ఇచ్చారు కూడా. సీనియర్లు, తన వెంట ఇన్నాళు నడిచిన వాళ్లు త్యాగాలు చేయాలని, మరోసారి అధికారంలోకి రావాలంటే మంత్రి పదవిపై ఆశలు వదులుకోవాలని సూచించినట్లు తెలిసింది.దీంతో సామాజికవర్గాల సమీకరణాల ఆధారంగానే మంత్రి వర్గ విస్తరణ జరగనుందని అర్థమయింది. అయితే మంత్రులుగా వారిని నియమిస్తూ ఆ సామాజికవర్గం మొత్తం జగన్ కు అండగా నిలుస్తుందా? అంటే ఖచ్చితంగా అవునని చెప్పలేం. అలాంటప్పుడు ఎన్నడూ లేని విధంగా ఈ ప్రయోగమెందుకున్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మంత్రిగా ఎవరు ఉన్నా అక్కడ పెత్తనం చెలాయించేది అగ్రవర్ణాలే. ఆ మాత్రం దానికి మంత్రివర్గంలో స్థానం కల్పించినంత మాత్రాన గంపగుత్తగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఓట్లు పడతాయని జగన్ ఎలా అనుకుంటున్నాడన్న సందేహాలు తలెత్తుతున్నాయి. జగన్ నిర్ణయంతో రెడ్డి సామాజికవర్గం నేతలకు ఈసారి కూడా మంత్రి పదవులు దక్కే అవకాశం లేదు. వారిలో అసంతృప్తి తలెత్తితే జగన్ దబిడి దిబిడే. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# హమ్మయ్య ఈ రోజు పర్వాలేదు అనుకునేలోపే.. అయ్యో మళ్లీ



పలమనేరు: టమాట సాగుకు పలమనేరు హార్టికల్చర్ డివిజన్ పెట్టింది పేరు. ఈ ప్రాంతంలోని రైతులు అధికశాతం టమాట సాగుపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో టమాట ధరలు నిత్యం పడిలేస్తుండటంతో అన్నదాతలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పొరుగు రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు కొనుగోలు చేసేందుకు రావడంలేదు. ఫలితంగా ధరలు తగ్గుముఖం పట్టాయని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. మే నాటికి తమిళనాడులో సీజన్ ముగుస్తుంది కాబట్టి అక్కడి వ్యాపారులు రావచ్చని, అప్పుడే ధరలు పెరిగే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పండిన టమాటతోపాటు కర్ణాటక, అనంతపురం నుంచి లోకల్ సరుకు ఎక్కువగా వస్తోంది. ఈ క్రమంలో మదనపల్లె, పలమనేరు, పుంగనూరు తదితర మార్కెట్లకు రోజుకు 200 లారీలకు పైగా టమాట చేరుతోంది. సరుకు ఎక్కువకావడంతో ధర తగ్గిపోతోంది. ఈ సీజన్‌లో పొరుగు జిల్లాలతోపాటు తెలంగాణ, తమిళనాడు నుంచి వ్యాపారులు ఇక్కడికి వచ్చేవారు. ఆయా ప్రాంతాల్లోనే ప్రస్తుతం టమాట సాగు పెరగడంతో వారు ఇటువైపు కన్నెత్తి చూడడంలేదు. పలమనేరు డివిజన్‌లో టమాట సీజన్ ఏప్రిల్ నుంచి జూలై దాకా ఉంటుంది. దున్నకం, మొక్కల కొనుగోలుకు రూ.8 వేలవుతుంది. టమాట కట్టెలకు రూ.24వేలు, ఎరువులకు రూ.27వేలు, క్రిమి సంహారక మందులకు రూ.10వేలు, కూలీలకు రూ.15వేలతో కలిసి ఎకరా సాగుకు మొత్తం రూ.84వేలు ఖర్చవుతుంది. ఇక కాయల కోత కూలి, మార్కెట్ రవాణా తదితరాలకు మరో రూ.36వేలతో కలుపుకుంటే మొత్తం ఖర్చు రూ.1.20 లక్షలకు చేరుతోంది. పొరుగు రాష్ట్రాల్లో టమాట సాగు పెరిగింది. వాతావరణం అనుకూలించడంతో ఈ సీజన్‌లో ఇక్కడ కూడా టమాట దిగుబడి బాగా వచ్చింది. ప్రస్తుతం పంటకు డిమాండ్ పడిపోయింది. బయటి వ్యాపారులు రాకపోవడంతో నష్టపోవాల్సి వస్తోంది.

# జగన్‌ను ప్రజలు పీకేసే రోజులు దగ్గర్లో ఉన్నాయి: పయ్యావుల కేశవ్



అమరావతి: ముఖ్యమంత్రి పదవి నుంచి జగన్‌ను ప్రజలు పీకేసే రోజులు దగ్గర్లో ఉన్నాయన్న టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ...క్యాబినెట్‌లో ఎంతమందని జగన్ పీకుతారో రేపు చుద్దామని...అసలు పీకేను పీకే దమ్ము జగన్‌కు ఉందా? అని ప్రశ్నించారు. రాయలసీమలో ఎంత మంది మంత్రులను పీకగలరో చూద్దామని అన్నారు. “సొంత క్యాబినెట్‌ను మార్చుకోలేనివాడు.. ప్రతిపక్షాల పీకుతారా?.. రాయలసీమ ప్రాజెక్టులకు తాను ఏమి చేశారో జగన్ చెప్పాలి. జగన్ ఏమి పీకారో ఒక పుస్తకం రాస్తే.. ఏమి పీకలేదో పది పుస్తకాలు రాయొచ్చు” అంటూ వ్యాఖ్యలు చేశారు. మీడియా, పత్రికలపై ముఖ్యమంత్రి జగన్ దాడి చేస్తే.. శంకరగిరి మాన్యాలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ప్రతిష్ఠ మసకబారుతున్నందునే పీకుడు భాష మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక రోడైనా వేశామని జగన్ చెప్పుకోగలరా? అని నిలదీశారు. యువత, మహిళలు, రైతుల జీవితాల్లో జగన్ వెలుగులను పీకేశారన్నారు. అటెన్ష్ కోసమే జగన్ అనుచిత భాషను ఉపయోగిస్తున్నారని పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఘనంగాచంద్ర రాజేశ్వరరావు 28వ వర్ధంతిని నిర్వహించిన సిపిఐ నాయకులు

బద్వేలు కమ్యూనిస్టు విలువలకు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయుడైన చంద్ర రాజేశ్వరరావు 28వ వర్ధంతి సందర్భంగా బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం జేవి భవన్ నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఐ బద్వేలు ఏరియా కార్యదర్శి జకరయ్య పట్టణ కార్యదర్శి చంద్ర మోహన్ రాజులు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు గారు 1914 జూన్ 6వ తేదీన కృష్ణాజిల్లాలో సంపన్న రైతు కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు భావాల వైపు ఆకర్షితుడై తన వంతుగా వచ్చిన భూములను పేదలకు పంచిన గొప్ప వ్యక్తి అని అని అలాగే చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలోనూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ స్వాతంత్రోద్యమంలోను క్రియాశీలక పాత్ర పోషించి అంచెలంచెలుగా ఎదిగి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి గా 28 సంవత్సరాలు పనిచేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు చిన్నపాటి కార్యకర్తలను సైతం ఆప్యాయంగా పలకరిస్తూ వారితో పాటే భోంచేస్తూ ఎక్కడ ఏ చిన్న సమస్య తన దృష్టికి వచ్చిన తక్షణమే స్పందించే వాడని, కమ్యూనిస్టు విలువలకు క్రమశిక్షణకు వన్నె తెచ్చేలా నిరాడంబర జీవితాన్ని గడిపి నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయంగా నిలిచారని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు అందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల సాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బాలు నాయకులు సంజీవ్ బాబు నరసింహ పెంచలయ్య నాగేష్ నాగ సుబ్బయ్య సుబ్రహ్మణ్యం వెంకటేశ్వర్లు రామయ్య సుబ్బారెడ్డి అశోక్ సుబ్బరాయుడు రమణయ్య తదితరులు పాల్గొన్నారు

# అతివేగంతో అదుపుతప్పి కారు బోల్తా

తుగ్గలి మండల పరిధిలోని రైల్వే స్టేషన్ క్రాస్రోడ్డు సమీపంలో అతివేగంతో అదుపుతప్పి కారు బోల్తా పడింది.వివరాల్లోకి వెళ్ళగా శనివారం రోజున ఉదయం ఎమ్మిగనూరు నుండి గుత్తి కు వెళ్తున్న ఏపీ 21 బిడి 2121 కారు అధిక వేగంతో అదుపుతప్పి బోల్తాపడింది.ప్రయాణికులకు ఎటువంటి ప్రాణహాని లేదని,పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని పత్తికొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స ను అందించారు.

# సప్తగిరి ఎక్స్ ప్రెస్ లో అర్ధరాత్రి దోపిడి

అనంతపురం అనంతపురం జిల్లా గుత్తి మండలం తురకపల్లి గ్రామ సమీపంలోని రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి దోపిడి జరిగింది. రైల్వే సిగ్నల్ కట్ చేసి తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే ఎక్స్ ప్రెస్ రైల్లో దోపిడి చేసిన దుండగులు. ప్రయాణికుల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. బాధితులు కర్నూల్ జిల్లా డోన్ రైల్వే స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. అనంతపురం జిల్లా గుత్తి మండల పరిధిలోని తురకపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో దుండగులు సిగ్నల్ తీగలను కత్తిరించారు. దీంతో సిగ్నల్ లేకపోవడంతో స్టేషన్ ఔటర్ లో ఆగిపోయింది. వెంటనే దుండగులు బోగి లోకి చొరబడి మారణాయుధాలను చూపించి ప్రయాణికులను దోచుకున్నారు. వారి నుంచి నగదు, బంగారు నగలు లాక్కున్నారు. ఎంత మొత్తం దోపిడీ జరిగిందో వివరాలు తెలియరాలేదు. ఆరు తులాల బంగారం, నగలు దుండగులు దోచుకున్నట్టు ప్రాథమిక సమాచారం. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులతోపాటు సివిల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. దుండగుల కోసం గాలించారు. అనంతరం తురకపల్లి స్టేషన్ మాస్టర్ రైలుకు సిగ్నల్ ఇచ్చి పంపారు.

# సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

### కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి విధుల్లో సమయపాలన పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి హెచ్చరించారు. శనివారం ఉదయం అక్కారంపల్లి లో గల మస్టర్ (కార్మికుల హాజరు ) కేంద్రాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. అలాగే వినాయకసాగర్, న్యూ బాలాజీ కాలనిలో గల ట్రాన్స్ పర్ స్టేషన్ ను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు నమోదు పట్టికను పరిశీలించారు. రావాల్సిన సమయానికి కొంత మంది డ్రైవర్లు, సిబ్బంది రాకపోవడాన్ని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి ని ఆదేశించారు. సిబ్బంది అందరూ కూడా తమకు కేటాయించిన సమయానికి హాజరై విధులు నిర్వహించాలన్నారు. సమయ పాలన పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తూకివాకం వద్ద గల ఇంటిగ్రేటెడ్ ఎస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ (చెత్త నిర్వహణ కేంద్రం) ను పరిశీలించారు. తడి, పొడి చెత్త నిర్వహణ, మురుగు నీటి శుద్ధి కేంద్రం, చెత్త నుండి గ్యాస్ ఉత్పత్తి కేంద్రం, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ గూర్చి ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్ వివరించారు. చెత్త నిర్వహణ ఇంకా బాగా చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డి. ఈ. విజయకుమార్ రెడ్డి, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, శానిటరీ ఇన్స్పెక్టర్లు రాజా, తదితరులు ఉన్నారు.

# వైఎస్ఆర్ జలకళ పథకం రైతులకు గొప్ప వరం

తుగ్గలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళ పథకం రైతులకు ఒక గొప్ప వరమని వైఎస్ఆర్సిపి నాయకులు తుగ్గలి మోహన్ రెడ్డి తెలియజేశారు.శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని శ్రీనివాసరెడ్డి అనే రైతు పొలంలో బోర్ బండి కు పూజలు నిర్వహించి, డ్రిల్లింగ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ప్రవేశ పెట్టిన వైయస్సార్ జలకళ పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సహకారంతో పత్తికొండ నియోజకవర్గంలో జలకల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని ఆయన తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు మరియు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కు నియోజకవర్గ రైతులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల భక్తులకు విజ్ఞప్తి

తిరుమల, ఏప్రిల్ 09 తిరుపతిలోని కౌంటర్లలో శనివారం సర్వదర్శనం టోకెన్లు పొందిన భక్తులకు ఏప్రిల్ 12వ తేదీ మంగళవారం నాటికి దర్శన స్లాట్ లభిస్తోంది. మంగళవారం నాటి స్లాట్ పూర్తి కాగానే టోకెన్ల జారీ నిలిపివేయడం జరుగుతుంది. భక్తుల అధిక రద్దీ కారణంగా బుధవారం నాటి సర్వదర్శనం టోకెన్లు ఒక రోజు ముందు అనగా మంగళవారం మధ్యాహ్నం నుండి తిరుపతిలోని ఆయా కౌంటర్లలో కేటాయించడం జరుగుతుంది. కాగా, ఆది, సోమవారాల్లో దర్శన టోకెన్లు కేటాయించబడవు. భక్తులు ఈ విషయాన్ని గమనించి తదనుగుణంగా తమ తిరుమల యాత్ర ప్రణాళిక రూపొందించుకోవాలని టీటీడీ కోరింది.

# పెరుగుతున్న నీటి బాధితుల సంఖ్య

హైదరాబాద్, ఏప్రిల్ 9, (న్యూస్ పల్స్)హైదరాబాద్ లో కలుషిత నీరు కలకలం రేపుతోంది. గుట్టల బేగంపేటలో జలమండలి సరఫరా చేసే తాగునీరు కలుషితమై ఓ వ్యక్తి మృతి చెందగా.. 200 మందికి పైగా అస్వస్థతకు గురవడం ఆందోళన కలిగిస్తోంది. మరికొందరి పరిస్థితి విషమంగా వుంది. కొద్ది రోజులుగా తాగునీరు దుర్వాసన వస్తోందని వాటర్ వర్క్స్ సిబ్బందికి చెప్పినా పట్టించుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. మాదాపూర్ గుట్టలబేగంపేటలోని వడ్డెర బస్తీలో కలుషిత నీరు తాగి భీమయ్య (27) మృతిచెందగా.. రెండేళ్ల అతని కుమారుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వడ్డెర కాలనీకి చెందిన బాధితులలో ఒక మహిళ పరిస్థితి విషమంగా వుంది. బాధితులలో 11 మంది చిన్నారులు వున్నారు. వారంతా చలి, విపరీత జ్వరం, వాంతులతో బాధపడుతున్నారు. రాత్రి నుంచి గంట గంటకి బాధితులు గంటగంటకి పెరగడంతో వైద్యులు సీరియస్ గా ఉన్న వారిని ప్రైవేట్ హాస్పిటల్స్ కి తీసుకుని వెళ్ళమని చెబుతున్నారు.15 రోజులు నుంచి నీరు రంగు మారి వాసన వస్తుందని చెబుతున్నారు బాధితులు. ఎన్ని సార్లు చెప్పిన అధికారులు పట్టించుకోలేదంటున్నారు స్థానికులు. కలుషిత నీరు వస్తుందని చాలా రోజులుగా చెబుతున్నాం అన్నారు బాధితుడు భీమయ్య కుటుంబసభ్యులు. నీళ్ళు వదిలే లైన్ మెన్ కు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదంటున్నారు.వాటర్ ఫిల్టర్ కొనుక్కోని తాగాలంటున్నారు అధికారులు. ఇవాళేమో ఆ వాటర్ తో స్నానం కూడా చేయవద్దని చెబుతున్నారు. ఇన్ని రోజులు స్నానం చేయవద్దని చెబుతున్నారు. భీమయ్య తో పాటు అతని ఇద్దరి పిల్లలకు నిన్న సీరియస్‌గా ఉందని, వారిని ఆస్పత్రికి తీసుకువెళ్ళాం. ఈలోగా భీమయ్య కు వాంతులు ఎక్కువగా అయ్యాయని, ఆస్పత్రికి తరలించినా కాపాడుకోలేకపోయామన్నారు. ఇదిలా వుంటే.. మాదగ్గరికి వాంతులు, విరేచనాలు, కడుపునొప్పితో ఎక్కువ మంది వస్తున్నారని, ఇవాళ 43 మంది బస్తీ వాసులకు ట్రీట్మెంట్ ఇచ్చామన్నారు కొండాపూర్ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్.సీవియర్ గా ఉన్న వారినే ఆస్పత్రికి తరలిస్తున్నాం అన్నారు.

# రెండు వాహనాలు ఢీ తృటిలో తప్పిన ప్రమాదం

### ఆటో బోల్తా ప్రాణాలు కాపాడిన ఎయిర్ బాగ్స్

ఒంగోలు ప్రకాశం జిల్లా సింగరాయకొండ ఐదవ నగర్ జాతీయ రహదారి పై వావిలేటి పాడు అడ్డ రోడ్డు సమీపం లో కారు ఆటో ఢీకొన్న ప్రమాదం లో తృటిలో ప్రమాదం తప్పింది. టంగుటూరు నుండి సింగరాయకొండ వైపు పండ్ల బట్టలు వేసుకుని వెళ్తున్న ఆటో ని కాకినాడ నుండి తిరుపతి కి వెళ్తున్న కారు వెనుక వైపు నుండి ఢీ కొనడంతో ఆటో బోల్తా కొట్టింది. కారు లో అత్యవసర బెలూన్ లు ఓపెన్ కావడం తో ప్రాణాపాయం తప్పింది. సంఘటన సమాచారం అందిన వెంటనే హైవే పెట్రోల్ వాహనం రంగంలో దిగి అవసరమైన చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా హైవే మొబైల్.,పోలీస్ లు చర్యలు తీసుకున్నారు.

# కమ్యూనిస్టు విలువలకు క్రమశిక్షణకు చిరునామా చంద్ర రాజేశ్వరరావు



## చంద్ర రాజేశ్వరరావు 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన సిపిఐ నాయకులు

బద్వేలు కమ్యూనిస్టు విలువలకు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయుడైన చంద్ర రాజేశ్వరరావు గారి 28వ వర్ధంతి సందర్భంగా బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం జేవి భవన్ నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఐ బద్వేలు ఏరియా కార్యదర్శి జకరయ్య పట్టణ కార్యదర్శి చంద్ర మోహన్ రాజులు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు గారు 1914 జూన్ 6వ తేదీన కృష్ణాజిల్లాలో సంపన్న రైతు కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు భావాల వైపు ఆకర్షితుడై తన వంతుగా వచ్చిన భూములను పేదలకు పంచిన గొప్ప వ్యక్తి అని అని అలాగే చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలోనూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ స్వాతంత్రోద్యమంలోను క్రియాశీలక పాత్ర పోషించి అంచెలంచెలుగా ఎదిగి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి గా 28 సంవత్సరాలు పనిచేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు చిన్నపాటి కార్యకర్తలను సైతం ఆప్యాయంగా పలకరిస్తూ వారితో పాటే భోంచేస్తూ ఎక్కడ ఏ చిన్న సమస్య తన దృష్టికి వచ్చిన తక్షణమే స్పందించే వాడని, కమ్యూనిస్టు విలువలకు క్రమశిక్షణకు వన్నె తెచ్చేలా నిరాడంబర జీవితాన్ని గడిపి నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయంగా నిలిచారని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు అందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల సాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బాలు నాయకులు సంజీవ్ బాబు నరసింహా పెంచలయ్య నాగేష్ నాగ సుబ్బయ్య సుబ్రహ్మణ్యం వెంకటేశ్వర్లు రామయ్య సుబ్బారెడ్డి అశోక్ సుబ్బరాయుడు రమణయ్య తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ప్రాంత విద్యార్థులకు సరిగ్గా అందని విద్య

### ఉపాధ్యాయుల గైర్హాజరుతో పడిగాపులు కాస్తున్న విద్యార్థులు.

తుగ్గలి: ( విభారె) గిరిజన ప్రాంత విద్యార్థులకు విద్యనందించే నాథుడే లేడని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు. మండల పరిధిలోని రోళ్ళపాడు తాండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల యందు ఉపాధ్యాయులు అందుబాటులో లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామ ప్రజలు తెలియజేశారు.గిరిజన ప్రాంత ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయులు సరిగా హాజరు కావడం లేదని,హాజరుకాని ఉపాధ్యాయుల కొరకు విద్యార్థులు పడిగాపులు కాస్తున్నారని గ్రామ ప్రజలకు తెలియజేశారు. వారానికి రెండు మూడు రోజులపాటు ఉపాధ్యాయులు హాజరు కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు.మండల స్థాయి అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన వారు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ సమస్యపై స్పందించి ఉపాధ్యాయులను ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు.




## ఇరువురి పై కేసు నమోదు

ఉయ్యాలవాడ మండలంలోని బోడెమ్మ నూరు గ్రామానికి చెందిన ఇరువురి పై కేసు నమోదు చేశామని ఎస్ఐ మల్లికార్జున శుక్రవారం తెలిపారు ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానికి చెందిన తలారి సుధామణి పై అదే గ్రామానికి చెందిన సుబ్బారాయుడు రామలక్ష్మమ్మ దాడి చేశారని ఫిర్యాదు చేశారని తెలిపారు అదే గ్రామానికి చెందిన తలారి చిన్న సుబ్బారాయుడు పై సూరి చిన్న సుబ్బారాయుడు లు దాడి చేశారని మరో ఫిర్యాదు వచ్చిందని అన్నారు ఈ మేరకు ఇరువురి పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు

## వైఎస్ఆర్ జలకళ పథకం రైతులకు గొప్ప వరం

తుగ్గలి( విభారె) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళ పథకం రైతులకు ఒక గొప్ప వరమని వైఎస్ఆర్సిపి నాయకులు తుగ్గలి మోహన్ రెడ్డి తెలియజేశారు.శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని శ్రీనివాసరెడ్డి అనే రైతు పొలంలో బోర్ బండి కు పూజలు నిర్వహించి, డ్రిల్లింగ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ప్రవేశ పెట్టిన వైయస్సార్



జలకళ పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సహకారంతో పత్తికొండ నియోజకవర్గంలో జలకల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని ఆయన తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు మరియు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కు నియోజకవర్గ రైతులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో బాదుడే బాదుడు

గడివేముల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇ విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య ప్రజలపై బాదుడు కార్యక్రమం చేపట్టారని టిడిపి మండల కౌన్సిలర్ దేశం సత్యనారాయణ రెడ్డి ఇ అన్నారు విద్యుత్చార్జీల పెంపు విద్యుత్ కోతలపై నిరసనగా శుక్రవారం గడివేముల లో ప్రజలకు క్రోమ్ ఒత్తులు పంపిణీ చేసి నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయి అన్నారు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పాలన అనుభవం లేకపోవడం వల్ల రాష్ట్రంలో అంధకారం ఆలుముకుందని అన్నారు విద్యుత్ కోతల వల్ల రైతులు పొలాలకు నీరు పారి చుకోలేకపోతున్నారని అన్నారు రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి శ్రీనివాస రెడ్డి డి రమణ రెడ్డి రామకృష్ణారెడ్డి నాగిరెడ్డి సుబ్బారెడ్డి జమాల్ బాషా గఫార్ మస్తాన్ పాల్గొన్నారు

## విద్యార్థుల సంక్షేమమే ఎన్ఎస్యుఐ లక్ష్యం

### ఎమ్మిగనూరులో ఎన్ఎస్యుఐ 52 వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ

### ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం ఎన్ఎస్యుఐ కర్నూలు జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్

ఎమ్మిగనూరు ( విభారె) పట్టణంలో భారతరత్న,తొలి మహిళ ప్రధానమంత్రి,పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీమతి ఇందిరాగాంధీ స్థాపించిన కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్యుఐ) 52వ ఆవిర్భావ దినోత్సవంను ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ బీసీ కళాశాల ,వసతి గృహంలో విద్యార్థుల తో కలిసి ఎన్ఎస్యుఐ జెండాను ఆవిష్కరించడం జరిగింది. శనివారం ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం అంటూ నినాదాలు చేశారు.అనంతరం ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ మాట్లాడుతూ 1971 సంవత్సరం ఏప్రిల్ 9న ఢిల్లీలో ఎన్ఎస్యుఐ విద్యార్థి విభాగాన్ని పేదల పెన్నిధి శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రారంభించారని,విద్యార్థుల సమస్యలపై, సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై , విద్యార్థులు యువత స్పందించి పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ,అందుకే ఎన్ఎస్యుఐ ఆవిర్భవించిందన్నారు. విద్యార్థుల సంక్షేమమే ఎన్ఎస్యుఐ లక్ష్యమన్నారు . చదువు, స్వేచ్ఛ, ఉపాధి, భారతదేశంలో ప్రతి ఒక్కరికి అందించడము కోసం ఎన్ఎస్ యుఐ నిరంతరంగా పోరాడుతుందని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు షేక్షావలి,అనంత కుమార్,విష్ణు, రవి కుమార్, విజయ్ ,పురుషోత్తం, హనుమేష్, సూర్య,అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు



# మెగా హీరోకి భారీ అడ్వాన్స్ ఇచ్చిన సోని..!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మరికొన్ని గంటల్లో 'గని' సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. కిరణ్ కొర్ర పాటి దర్శకత్వంలో గని సినిమా ను అల్లు బాబీ మరియు సిద్దు ముద్దలు కలిసి సంయుక్తంగా నిర్మించారు. భారీ అంచనాల నడుమ రూపొందిన ఆ సినిమా తర్వాత వరుణ్ ఎఫ్ 3 సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఇదే సమయంలో వరుణ్ సోని ఎంటర్ టైన్మెంట్స్ వారితో ఒప్పందం చేసుకున్నాడట.సోని ఎంటర్ టైన్మెంట్స్ వారు ఈమధ్య సౌత్ లో కూడా సినిమాలను నిర్మించేందుకు మరియు వెబ్ సిరీస్ లపై దృష్టి పెట్టింది. అందులో భాగంగానే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తో ప్రాజెక్ట్ కు గాను ఏకంగా 18 కోట్ల రూపాయలతో ఢీల్ ను కుదుర్చుకున్నట్లుగా తెలుస్తోంది. అందుకోసం భారీ మొత్తంలో అడ్వాన్స్ ను కూడా వరుణ్ ఇప్పటికే తీసుకున్నాడని కూడా సమాచారం అందుతోంది.సోని వారు ప్రస్తుతం ఒక భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ను వరుణ్ తేజ్ తో ప్లాన్ చేస్తున్నారట. అది సినిమా నా లేదా వెబ్ సిరీస్ అయ్యి ఉంటుందా అనే విషయం లో క్లారిటీ రావాల్సి ఉంది. సోని వారి నుండి ఇప్పటి వరకు వచ్చిన పలు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు ఉత్తర భారతంలో మంచి డిమాండ్ ను కలిగి ఉంటాయి. కనుక వరుణ్ తో వారు చేయబోతున్న ప్రాజెక్ట్ ఖచ్చితంగా ఒక భారీ ప్రాజెక్ట్ గా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.వరుణ్ తేజ్ హీరోగా వారు చేయబోతున్న ప్రాజెక్ట్ గురించి ఒకటి రెండు వారాల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఇప్పటికే వరుణ్ చేతిలో ఉన్న గని మరియు ఎఫ్ 3 సినిమాల షూటింగ్స్ పూర్తి అయ్యాయి. కనుక వెంటనే సోని వారి కి వరుణ్ డేట్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయంటూ సమాచారం అందుతోంది. వరుణ్ ఈ ఏడాదిలోనే సోని వారి ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తాడేమో చూడాలి.మెగా ఫ్యామిలీ హీరోలు మెల్ల మెల్లగా బాలీవుడ్ లో అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ ఆర్ తో రామ్ చరణ్ కు బాలీవుడ్ లో మంచి గుర్తింపు దక్కింది. పుష్ప సినిమా తో అల్లు అర్జున్ కూడా పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. కనుక వరుణ్ తేజ్ కూడా త్వరలోనే సోని వారి బ్యానర్ లో చేయబోతున్న సినిమా లేదా వెబ్ సిరీస్ తో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగే అవకాశాలు ఉన్నాయంటూ టాక్ వినిపిస్తుంది.

# హిట్ కాంబో రిపీట్.. లేడీ డైరెక్టర్ కి మళ్లీ ఆఫర్

తమిళ స్టార్ హీరో సూర్య.. సుధ కొంగరల కాంబోలో వచ్చిన సురారై పోట్రు సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. బయోగ్రఫీ మూవీ అయినా కూడా పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకునే కథ మరియు కథనాలను జోడించి దర్శకురాలు సుధ తెరకెక్కించిన తీరుకు ప్రేక్షకులు మంత్రముగ్దులు అయ్యారు. తెలుగు లో ఆకాశమే నీ హద్దురా అనే టైటిల్ తో ఆ సినిమా డబ్ అయిన విషయం తెల్సిందే.ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో దర్శకురాలు సుధ కొంగరకు వరుసగా పెద్ద హీరోల నుండి పిలుపు వచ్చింది. ఆమధ్య రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా ఆమె గురించి మాట్లాడటం తో వారిద్దరి కాంబోలో సినిమా ఉంటుందనే వార్తలు వచ్చాయి. సూరారై పోట్రు సినిమా వచ్చి దాదాపుగా రెండేళ్లు కావస్తుంది. సుధ కొంగర ఓటీటీ ప్రాజెక్ట్ కు దర్శకత్వం వహించింది.ఆ తర్వాత మరే సినిమాను కూడా ఆమె ఇప్పటి వరకు మొదలు పెట్టలేదు. తమిళం మరియు తెలుగు లో పలువురు హీరోలు ఆమె తో వర్క్ చేసేందుకు సిద్దంగా ఉన్నా ఆమె మాత్రం మళ్లీ సూర్యతోనే సినిమాను చేసేందుకు సిద్దం అయ్యిందట. తమిళ మీడియా వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం సూర్య తో ఒక పక్కా కమర్షియల్ మూవీని ఆమె చేసేందుకు రెడీ అయినట్లుగా తెలుస్తోంది.సూర్య



ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దంగా ఉన్నాడు. జై భీమ్ సినిమా తో ఆస్కార్ వరకు వెళ్లిన సూర్య ఇటీవలే ఈటీ అనే సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా ఫలితం విషయం పక్కన పెడితే త్వరలోనే మరో సినిమాను కూడా సూర్య విడుదల చేసేందుకు షూటింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు అంటూ తమిళ మీడియా సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది.తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ప్రస్తుతం ఉన్న మూడు సినిమాల కమిట్ మెంట్స్ కూడా ఈ ఏడాది చివరికి ముగుస్తాయి. కనుక ఆయన తదుపరి సినిమా ను సుధ కొంగర దర్శకత్వంలో చేసే అవకాశాలు ఉన్నాయంటూ సమాచారం అందుతోంది. భారీ ఎత్తున అంచనాలున్న సూర్య సినిమాలు తెలుగు లో కూడా విడుదల అయ్యి మంచి వసూళ్లను దక్కించుకుంటున్నాయి. కనుక ముందు ముందు తెలుగు మరియు తమిళంలోనే కాకుండా ఇతర భాషల్లో కూడా విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారట.

# అయ్యో ఆలియాకి పెళ్లయిపోతే ఎలా? తారక్ ఫ్యాన్స్ ఆందోళన!

=ప్రస్తుతం ఓ రెండు ఫోటోలు జాయింట్ చేసి సోషల్ మీడియాల్లో ఫ్యాన్స్ పేజీల్లో వైరల్ గా షేర్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్. అయితే ఆ రెండు ఫోటోలలో ఎవరున్నారు? అంటే.. ఒకటి తారక్ ఫోటో.. రెండోది ఆలియా ఫోటో. అందమైన జంట కలిసి నటిస్తే ఎంత బావుంటుందోనంటూ ఎంతో ముచ్చటపడుతున్నారు. అందుకు కొరటాల శివ అవకాశం కల్పిస్తున్నారు. కానీ ఇంతలోనే తారక్ అభిమానులు షాకింగ్ న్యూస్ వినాల్సొచ్చింది.ఏమిటా షాకింగ్ న్యూస్ అంటే? అందాల ఆలియాభట్ తాను కోరుకున్న వాడిని పెళ్లాడేస్తుండడమే ఆ షాకింగ్ న్యూస్. ఈ వారంలోనే రణబీర్ కపూర్ తో పెళ్లి. అందువల్ల తారక్ తో



సినిమా చేస్తుందా లేదా? అంటూ ఆందోళన మొదలైంది. ఉన్నట్టుండి ఊహించని పిడుగులా ఆలియా భట్ పెళ్లి కబురు అందింది. దీంతో అంతా ఒక్కసారిగా ఖంగు తిన్నారు. ఆలియా ఉంటే పాన్ ఇండియా మార్కెట్ కొల్లగొట్టినట్టే అనుకున్న ఎన్టీఆర్ టీమ్ అలాగే అభిమానులకు కూడా ఇది ఊహించని షాక్. ఎన్టీఆర్ 30లో ఆలియా భట్ కథానాయికగా నటిస్తుందని అంతా ఫిక్సయిపోయి ఉండగా ఈ షాక్ లు తప్పడం లేదు. ఖీఖీఖీ లో చరణ్ సరసన నటించిన ఆలియా తారక్ తోనూ నటించేందుక ఆసక్తిని కనబరిచింది. కానీ ఇంతలోనే పెళ్లికి సిద్ధమైంది. ఈ నెల మూడో వారంలో తన చిరకాల ప్రియుడు.. బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ తో ఆలియా వివాహం జరగనుంది.ఈ జంట సుదీర్ఘ హనీమూన్ కోసం దక్షిణాఫ్రికాకు వెళ్లాలని భావిస్తున్నారు. ఆలియా వివాహం.. తదుపరి హనీమూన్ అంటూ చిలౌట్ మోడ్ లోకి వెళ్లిపోతే.. ఎన్టీఆర్ 30ని ఏ విధంగా ప్రభావితం చేస్తుందోనని ఎన్టీఆర్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఆలియా పెళ్లి చేసుకున్న వెంటనే హనీమూన్ సహా ఇతర వివాహ వేడుకలను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనికోసం నెలల సమయం పడుతుంది.ఒకవేళ ఇదే జరిగితే ఎన్టీఆర్ 30 మరింత ఆలస్యం అవుతుంది. ఇప్పటికే కరోనా వల్ల చాలా ఆలస్యమైంది. ప్రాజెక్ట్ షూట్ ప్రారంభించడానికి ఇప్పటికే చాలా కాలం పాటు వేచి ఉంది టీమ్. ఇప్పుడు చివరి విషయం అలియా ఇచ్చిన ట్విస్టు మామూలుగా లేదన్న ఆందోళన కనిపిస్తోంది.అయితే ఆలియా పెళ్లితో ఓ ఇంటిదైనా కానీ కమిట్ మెంట్ ప్రకారం నటించి వెళుతుందన్న భరోసా ఉంది. తను పూర్తిగా వృత్తికి అంకితమయ్యే నిబద్ధత కలిగిన గొప్ప నటి. అందుకే ఇంత పెద్ద స్థాయికి ఎదగగలిగింది. ఇక పెళ్లితో ఒక ఇంటిదైతే అందరికీ సంతోషమే. కానీ పెళ్లి తర్వాత సౌకర్యంగా తిరిగి తన పనిని తాను రీస్టార్ట్ చేయాల్సి ఉంటుంది.

# నిజానికి ఇది కింగ్స్ గేమ్.. ఆ ముగ్గురి వల్లే ఇదంతా: హార్దిక్ పాండ్యా




"తెవాటియాకు హ్యాట్సాఫ్. క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు దిగి .. హిట్టింగ్ ఆడటం చాలా కష్టం. ముఖ్యంగా ఒత్తిడిని జయించి ఈ స్థాయిలో రాణించడం అమోఘం" అని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తమ జట్టు బ్యాటర్ రాహుల్ తెవాటియాపై ప్రశంసల వర్షం కురిపించాడు. అదే విధంగా శుభ్‌మన్ గిల్(59 బంతుల్లో 96 పరుగులు), సాయి సుదర్శన్(30 బంతుల్లో 35) పట్టుదలగా నిలబడిన కారణంగానే తాము చివరి వరకు మ్యాచ్‌ను తీసుకురాగలిగామని పేర్కొన్నాడు.వారిద్దరి మెరుగైన భాగస్వామ్యం తమ విజయంలో కీలక పాత్ర పోషించిందని హార్దిక్ తెలిపాడు. కాగా శుక్రవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 6 వికెట్ల తేడాతో గెలుపొందిన సంగతి తెలిసిందే. తద్వారా క్యాష్ రిచ్ లీగ్ ఎంట్రీలోనే హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసిన జట్టుగా పాండ్యా సేన నిలిచింది. ఆఖరి వరకు తీవ్ర ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో తెవాటియా చివరి 2 బంతుల్లో 12 పరుగులు అవసరమైన వేళ రెండు సిక్సర్లు కొట్టి జట్టుకు గుర్తుండిపోయే గెలుపును అందించాడు.దీంతో చివరి వరకు పోరాడిన పంజాబ్ కింగ్స్‌కు ఓటమి తప్పలేదు. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం గుజరాత్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. నిజానికి ఇది కింగ్స్ గేమ్. వాళ్ల పట్ల నాకు సానుభూతి ఉంది. నిజంగా బాగా ఆడారు. తెవాటియా అద్భుతంగా ఆడాడు. గిల్ నేనున్నాంటూ అందరికీ భరోసా ఇచ్చాడు. ఇక గిల్‌తో కలిసి మెరుగైన భాగస్వామ్యం నెలకొల్పిన ఘనత సాయికి దక్కుతుంది. వాళ్ల వల్లే మేము చివరి వరకు పోటీలో నిలవగలిగాం. నా ఆటతీరు కూడా రోజురోజుకీ మెరుగుపడుతోంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190